మా కలం.. మీ గళం..

RNI : APTEL/ 2017/74310

# మన గళం

దిన పత్రిక

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ | ఎడిటర్ : నంద కిషోర్ | సంపుటి : 08 | సంచిక : 67 | మంగళవారం | 12 - 08 - 2025 | పేజీలు: 8 | వెల: 4

## ఆర్ఎస్ఎస్ సేవలు అమోఘమైనవి



8లో..




### ఎన్నికల వేళ వైసీపీకి
## హైకోర్టు షాక్

మన గళం, కడప : మరికొన్ని గంటల్లో పులివెందుల జడ్పీటీసీ ఎన్నికలు జరగనున్నాయి. అలాంటి వేళ ఈ ఎన్నికల్లో పోలింగ్ బూత్‌ల మార్పుపై జోక్యం చేసుకోవాలంటూ వైసీపీ నేత, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను సోమవారం ఏపీ హైకోర్టు 2 లో..

### సినీ కార్మికుల సమ్మెపై
## ప్రభుత్వ పాత్ర ఉండదు




మన గళం, అమరావతి : సినీ కార్మికుల సమ్మెపై ప్రభుత్వ పాత్ర ఉండదని, ఇది ఫిల్మ్ ఛాంబర్‌కు సంబంధించిన వ్యవహారమని ఆంధ్రప్రదేశ్ పర్యాటక, సాంస్కృతిక , సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేశ్ క్లారిటీ ఇచ్చారు. ఫిల్మ్ ఛాంబర్ అసోసియేషన్ సభ్యులు ఇవాళ(సోమ 2 లో..

### ఓటమి భయం పట్టుకున్నందుకే
# జగన్ అసత్య ఆరోపణలు



మన గళం, అమరావతి : జడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో వైఎస్ జగన్ ఇలాకా పులివెందులలోని ప్రజలు తొలిసారిగా ప్రజాస్వామ్యం రుచి చూస్తున్నారని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత హర్షం వ్యక్తం చేశారు. సోమవారం అమరావతిలో మంత్రి వంగలపూడి అనిత విలేకర్లతో మాట్లాడతూ.. పులివెందుల తమ అడ్డా అని జబ్బలు చరుచుకున్నవాళ్ళు ఇప్పుడు ప్రజాస్వామ్యానికి భయపడుతున్నారంటూ వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ అండ్ కో ను ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పులివెందులలో ఓటమి భయం పట్టుకున్నందుకే వైఎస్ జగన్ అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. వైఎస్ జగన్‌కు విలువలంటే తెలియదని.. అలాంటి ఆయన విలువల గురించి మాట్లాడడం సిగ్గుచేటు అని చెప్పారు. పులివెందుల, ఒంటిమిట్టల్లో ప్రజాస్వామ్య పద్దతిలో ఎన్నిక జరుగుతుండటం చూసి ప్రజలు సైతం ఆశ్చర్యపోతున్నారన్నారు. బలవంతపు ఏకగ్రీవాలు చేసుకునే స్థాయి నుంచి 11 మంది అభ్యర్థులు స్థానిక జెడ్పీటీసీ ఎన్నిక బరిలో ఉండటం ప్రజాస్వామ్యానికి నిదర్శనమన్నారు. పోలింగ్ బూత్ మార్చే అధికారం ముఖ్యమంత్రికి ఉంటుందా? అని ప్రశ్నించారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం జరిగిన



ప్రక్రియపై వైసీపీ నిందలు వేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పరిధికి, ఎన్నికల సంఘం అధికారాలపై ముఖ్యమంత్రిగా పని చేసిన జగన్‌కు కనీస అవగాహన లేక పోవడం దురదృష్టకరమని ఆమె వ్యాఖ్యానించారు. నెలలో 20 రోజులు బెంగుళూరులో ఉంటూ గంజాయ్, బ్లేడ్ బ్యాచ్‌లను కలిసేందుకు వచ్చే జగన్‌కు వాస్తవ పరిస్థితులు ఏం తెలుసు? అని ఆమె ప్రశ్నించారు. జగన్ హయాంలో జరిగినట్లు ఎక్కడైనా నామినేషన్లు ఎవరైనా లాక్కున్నారా?.. తిరుపతి ఉప ఎన్నికలో దొంగ ఓట్లు చేర్చినట్లు పులివెందుల జెడ్పీటీసీ ఉపఎన్నికలో ఎక్కడైనా చేర్చారా? అంటూ మంత్రి వంగలపూడి అనిత వ్యంగ్యంగా అన్నారు. తల్లి, చెల్లికి ఆస్తి పంచకుండా కోర్టులో కేసు వేసిన వాడిని ఎలా నమ్మాలనే ఆలోచనలో పులివెందుల ప్రజలు ఉన్నారంటూ వైఎస్ జగన్‌కు ఈ సందర్భంగా ఆమె చరకలంటించారు.



### ఢిల్లీ వీధుల్లో ఒక్క కుక్క కూడా
## ఉండకూడదు

మన గళం, న్యూఢిల్లీ : ఢిల్లీ వీధుల్లో ఒక్క కుక్క కూడా ఉండటానికి వీల్లేదని సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఎన్సీఆర్ లోని అన్ని వీధి కుక్కలను షెల్టర్లకు తరలించాలని అధికారులకు ఆదేశాలిచ్చింది. 8 వారాల్లోపు అన్ని వీధి కుక్కలను షెల్టర్లకు తరలించాలని స్పష్టం చేసింది. వీధి కుక్కల దాడుల వల్ల ఢిల్లీ, ఎన్సీఆర్‌ల పరిధిలో రేబిస్ మరణాల సంఖ్య పెరుగుతోందని వస్తున్న నివేదికల్ని పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ పార్దీవాలా, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. ప్రజాప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఈ ఆదేశాలు జారీ చేశామని చెప్పిన 2 లో..

### రాహుల్ గాంధీ
# అరెస్ట్
### ఢిల్లీలో హైటెన్షన్



- ఈసీ కార్యాలయానికి కూటమి ఎంపీల ర్యాలీ
- అడ్డుకున్న పోలీసులు.. ఖర్గే, అఖిలేశ్ యాదవ్ సహా పలువురి అరెస్ట్
- ప్రత్యేక బస్సుల్లో పోలీస్ స్టేషన్‌కు తరలించిన పోలీసులు

మన గళం, న్యూఢిల్లీ : పార్లమెంట్ భవనం నుంచి ఎన్నికల సంఘం కార్యాలయానికి ర్యాలీగా బయలుదేరిన కూటమి ఎంపీలను పోలీసులు అడ్డుకున్నారు. లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే, సమాజ్ వాదీ పార్టీ చీఫ్ అఖిలేశ్ యాదవ్ సహా పలువురు కీలక నేతలను అరెస్టు చేశారు. ప్రత్యేక బస్సుల్లో వారిని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ అరెస్టుల నేపథ్యంలో ఢిల్లీలో హైటెన్షన్ నెలకొంది. లోక్ సభ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని ఇండియా కూటమి నేతలు ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. ఈ 2 లో..

# ఘనంగా భూమి పూజ

(మన గళం,కర్నూలు రూరల్) : కోడుమూరు నియోజకవర్గ పరిధిలోని స్థానిక మునగాలపాడులో కేశవ స్మృతి మండలి నూ తన భవన సముదాయ నిర్మాణానికి ఘనంగా భూమి పూజ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బ్రహ్మం గారి మఠం, శ్రీ అచలానంద ఆశ్రమం పూజ్య శ్రీశ్రీశ్రీ విరజా నంద స్వామి, ప్రముఖ పారిశ్రామిక వేత్త,రాజ్యసభ మాజీ సభ్యుడు టి.జి.వెంకటేష్, శ్రీశ్రీ భగవాన్ బాలసాయి బాబా సెంట్రల్ ట్రస్ట్ సెంట్రల్ ట్రస్టీ రామారావు, ఆర్ఎస్ఎస్ అఖిల భారత సహ సేవాప్రముఖ్ సెంధిల్, ఆర్ఎస్ఎస్ ఆంధ్ర, తెలంగాణా, కర్ణాటక క్షేత్రప్రచారక్ భరత్ కుమార్, విశిష్ట అతిథులుగా కర్నూలు నగర మేయర్ బి.వై.రామయ్య, ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి, అనంత ప్రాజెక్ట్స్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ సి.హెచ్. అనంతయ్య, తదితరులు హాజరయ్యారు. అతిథులకు అర్చకులు మేళ, తాళాలతో, వేదోచ్చరణ మంత్రాల నడుమ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆ నిర్మాణ సముదాయానికి అతిథులు టెంకాయలు కొట్టి,భూమి పూజ చేశారు. కార్యక్రమంలో భాజపా కర్నూలు జిల్లా అధ్యక్షుడు రామక్రిష్ణ, కర్నూలు మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్ పర్సన్ నగరూరు శమంతకమణి, భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నగ రూరు రాఘవేంద్ర, పారిశ్రా మిక వేత్తలు విట్టా రమేష్, పంచ లింగాల రాజశేఖర్,క్రెడాయ్ జిల్లా అధ్యక్షుడు గోరంట్ల రమణ, భాజపా నేతలు శ్రీరాములు యాదవ్, లోకేష్, న్యాయవాది రామాంజనేయులు, ప్రముఖ విద్యా సంస్థల అధినేత కె.వి.సుబ్బారెడ్డి,ఆర్ఎస్ఎస్ నేతలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు. **బాల్యం నుంచే సద్భావనలు అలవర్చాలి తద్వారానే ఆరోగ్యకరమైన సమాజం సిద్ధిస్తుంది ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు క్రమశిక్షణ కలిగిన వారు వారు చేసే కార్యక్రమాలకు తోడ్పాటునందించడం కనీస ధర్మం కేశవ స్మృతి మండలి భవన సముదాయ నిర్మాణ భూ మి పూజ కార్యక్రమంలో వక్తలు రాజ్యసభ మాజీ సభ్యుడు టీ.జీ.వెంకటేష్,విరజానంద స్వామి, బాలసాయి ట్రస్ట్ సెంట్రల్ ట్రస్టీ రామారావు,భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నగరూరు రాఘవేంద్ర**






**మన గళం,కర్నూలు రూరల్ :** చిన్నారుల్లో బాల్య దశ నుంచే సద్భావనలు అలవర్చాలని ఈ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు రాజ్యసభ మాజీ సభ్యుడు టి.జి.వెంకటేష్, బాలసాయి ట్రస్ట్ సెంట్రల్ ట్రస్టీ రామారావు, భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నగరూరు రాఘవేంద్ర, కె.వి.సుబ్బారెడ్డి విద్యాసంస్థల అధినేత కె.వి.సుబ్బారెడ్డి, తదితరులు కోరారు. ఆ దిశగా జాగ్రత్తలు తీసుకుంటేనే ఆరోగ్యకరమైన సమాజం సిద్ధిస్తుందని వారు పేర్కొన్నారు. అనాథలు,నిరపేదలైన విద్యార్థుల కోసం ఈ భవన సముదాయంలో నిర్మాణాలు చేపట్టడం హర్షణీయమన్నారు. ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు క్రమశిక్షణ కలిగిన సైనికులని, వారు చేసే సమాజ సేవా కార్యక్రమాలకు తమ వంతు బాధ్యతగా ప్రతి ఒక్కరూ చేయూతనివ్వాలని కోరారు. అనంతరం ఈ భవన నిర్మాణ సముదాయాలకు కార్యక్రమానికి హాజరైన పలువురు తమ వంతుగా భూరి విరాళాలు ప్రకటించారు.




### ఏడాది కుమార్తెకు విషమిచ్చి
## చంపిన జవాన్

మన గళం, ఇంటర్నెట్ డెస్క్: ఒక జవాన్‌కు రెండో సంతానంగా ఆడపిల్ల పుట్టింది. ఇద్దరు కుమార్తెలు కావడంతో కొడుకు పుట్టలేదని అసంతృప్తి చెందాడు. ఈ నేపథ్యంలో ఏడాది వయస్సున్న కూతురుకు విషం ఇచ్చి చంపాడు. త్రిపురలోని ఖోవై జిల్లాలో ఈ సంఘటన జరిగింది. త్రిపుర స్టేట్ రైఫిల్స్ (టీఎస్ఆర్) పదో బెటాలియన్‌కు చెందిన జవాన్ రతీంద్ర దేబ్బర్మ, ఏడీసీ ఖుముల్వంగ్ ప్రధాన కార్యాలయంలో విధులు 2 లో..

### మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణానికి
## మార్గదర్శకాలు విడుదల

మన గళం, అమరావతి : ఏపీలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ పథకానికి సమయం ఆసన్నమవుతోంది. ఈ నెల 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కూటమి ప్రభుత్వం 'స్త్రీ శక్తి' పేరుతో ఈ పథకాన్ని అట్టహాసంగా ప్రారంభించబోతోంది. తాజాగా ఉచిత బస్సు ప్రయాణానికి సంబంధించి రవాణాశాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే ఉత్తర్వులు జారీ 2 లో..




## ఆరు జిల్లాల మార్పుపై కసరత్తు




మన గళం, అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్త జిల్లాల ఏర్పాటు, జిల్లాల సరిహద్దులు, పేర్ల మార్పు, మండలాల మార్పులు, చేర్పులపై కసరత్తు చేస్తోంది. ఇందుకు గానూ ఇటీవల ఏడుగురు మంత్రులతో మంత్రివర్గ ఉపసంఘాన్ని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో అనగాని సత్యప్రసాద్, నిమ్మల రామానాయుడు, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్, 2 లో..

# ఢిల్లీ వీధుల్లో ఒక్క కుక్క కూడా ఉండకూడదు



అత్యున్నత ధర్మాసనం.. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వ వాదనలు మాత్రమే వింటామని చెప్పింది. తమ ఆదేశాలకు వ్యతిరేకంగా జంతు ప్రేమికులు, ఇతర పార్టీలు, సంస్థలు వేసిన పిటిషన్లను విచారించబోమని తేల్చి చెప్పింది. వీలైనంత త్వరగా ఢిల్లీలోని అన్ని ప్రాంతాల నుంచి కుక్కలను దూర ప్రాంతాలకు తరలించాలని అధికారులకు అదేశాలు జారీచేసింది. ఈ చర్యలను అడ్డుకోవడానికి ఏవైనా సంస్థలు ప్రయత్నిస్తే కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించింది. వీధికుక్కల తరలింపు ప్రదేశాలపై జస్టిస్ పార్దివాలా.. సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా అభిప్రాయాన్ని కోరగా.. ఇందుకోసం ఇప్పటికే ఓ ప్రదేశాన్ని గుర్తించారని తుషార్ మెహతా కోర్టుకు విన్నవించారు. జంతు హక్కుల కార్యకర్తలు స్టే ఆర్డర్ పొందడంతో ఆ పనులు నిలిచిపోయాయని న్యాయస్థానానికి వివరించారు. దీంతో ఆగ్రహించిన జస్టిస్ పార్దివాలా.. ఆ జంతు ప్రేమికులందరూ కలిసి రేబిస్‌తో ప్రాణాలు కోల్పోయిన వారిని తిరిగి తీసుకురాగలుతారా? అని సూటిగా ప్రశ్నించారు.

# రాహుల్ గాంధీ అరెస్ట్



అవకతవకలపై చర్యలు తీసుకోవాలంటూ ఎన్నికల సంఘాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘంపై ఒత్తిడి పెంచేందుకు ఈ రోజు విపక్ష కూటమి ఎంపీలంతా ర్యాలీ చేపట్టారు. పార్లమెంట్ నుంచి ఎన్నికల సంఘం కార్యాలయానికి మార్చ్ నిర్వహించేందుకు తలపెట్టగా అనుమతి లేదంటూ పోలీసులు అడ్డుకున్నారు. సంసద్ మార్గ్‌ను బ్లాక్ చేశారు. భేటీకి 30 మందికి అనుమతిస్తామని ఎన్నికల సంఘం ప్రకటించగా.. అందరం కలిసే వెళతామని ఇండియా కూటమి ఎంపీలు పట్టుబట్టారు. పోలీసులు అడ్డుగా పెట్టిన బారికేడ్లు ఎక్కి అవతలకు దూకి రోడ్డుపై బైఠాయించారు. దీంతో ఇండియా కూటమి ఎంపీలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# ఏడాది కుమార్తెకు విషమిచ్చి చంపిన జవాన్

నిర్వహిస్తున్నాడు. అతడికి ఇద్దరు కుమార్తెలు. రెండో సంతానంగా కుమారుడు కావాలని భావించాడు. అయితే ఆడపిల్ల పుట్టడంతో చాలా అసంతృప్తిగా ఉన్నాడు. కాగా, ఆగస్ట్ 8న భార్య సోదరి గ్రామమైన బెహలబరికి వారు వెళ్లారు. మరదలు కొడుకు, ఏడాది వయస్సున్న తన కుమార్తెకు బిస్కెట్లు కొనేందుకు ఒక షాపు వద్దకు తీసుకెళ్లాడు. అక్కడ తన కూతురికి విషం తినిపించాడు. దీంతో ఆ చిన్నారి వాంతులు, విరోచనాలతో అనారోగ్యం పాలైంది. తొలుత ఖోవై జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి, తర్వాత రాజధాని అగర్తలలోని జీబీ ఆసుపత్రికి తరలించారు. అయితే ఆ పసిపాప చనిపోయినట్లు డాక్టర్లు తెలిపారు. మృతదేహానికి పోస్ట్‌మార్టం నిర్వహించగా విష ప్రయోగం వల్ల మరణించినట్లు నిర్ధారణ అయ్యింది. మరోవైపు భర్త రతీంద్ర దేబ్బర్మ తన కుమార్తెకు విషం ఇచ్చి హత్య చేశాడని అతడి భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. రెండో సంతానంగా ఆడపిల్ల పుట్టినప్పటి నుంచి కూతురితోపాటు తనను వేధిస్తున్నాడని ఆరోపించింది. తన భర్తకు ఉరిశిక్ష విధించాలని ఆమె డిమాండ్ చేసింది. ఈ నేపథ్యంలో జవాన్ రతీంద్రను పోలీసులు అరెస్ట్ చేశారు. హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సినీ కార్మికుల సమ్మెపై ప్రభుత్వ పాత్ర ఉండదు

వారం) మంత్రి కందుల దుర్గేశ్‌తో సమావేశం అయ్యారు. సోమవారం మధ్యాహ్నం ఏపీ సచివాలయంలో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా ఏబీఎన్‌తో మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దృష్టికి నిర్మాతల అభిప్రాయాలు తీసుకెళ్తామని తెలిపారు. ఫిలిం ఛాంబర్, ఫెడరేషన్ మధ్య చర్చల ద్వారా ఈ సమస్యకు పరిష్కారం లభిస్తోందని వెల్లడించారు. ఏపీలో సినీ పరిశ్రమ స్థిరపడాలనేది తమ అభిప్రాయమని మంత్రి కందుల దుర్గేశ్ పేర్కొన్నారు. వచ్చే నెలలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అపాయింట్‌మెంట్ కావాలని నిర్మాతలు కోరారు. త్వరలో ఏర్పాటు చేస్తామని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ఏపీలో సినీ పరిశ్రమ అభివృద్ధికి సంబంధించి పలు కీలక విషయాలపై చర్చించారు. ఆంధ్రప్రదేశ్‌లో సినీ పరిశ్రమ అభివృద్ధిపై ప్రధానంగా చర్చించారు. ఏపీలో సినీ పరిశ్రమ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని మంత్రి కందుల దుర్గేష్ సూచించారు. ప్రభుత్వం నుంచి కావాల్సిన సహకారం అందిస్తామని మంత్రి కందుల మాటిచ్చారు. ఏపీలో ఉన్న టాలెంట్‌ను ఉపయోగించుకోవాలని కోరారు మంత్రి కందుల దుర్గేష్. ఒక ప్రత్యేక పాలసీ ఉండాలని దిశానిర్దేశం చేశారు. త్వరలో ప్రభుత్వంతో సినీ ప్రముఖులు ప్రత్యేక చర్చలు జరపాలని మార్గనిర్దేశం చేశారు.

# మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణానికి మార్గదర్శకాలు విడుదల




చేశారు. ఈ నెల 15 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని కల్పిస్తున్నట్టు మార్గదర్శకాల్లో ప్రభుత్వం పేర్కొంది. ఐదు కేటగిరీల్లో ఉచిత ప్రయాణాన్ని కల్పిస్తున్నట్టు తెలిపింది. ఎక్స్ ప్రెస్, మెట్రో ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరీ, పల్లె వెలుగు, ఆల్ట్రా పల్లె వెలుగు బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నట్టు చెప్పింది. మహిళలు, బాలికలు, ట్రాన్స్ జెండర్లు తగిన గుర్తింపు కార్డు చూపించి ఉచితంగా ప్రయాణించవచ్చు. తిరుపతి-తిరుమల మధ్య తిరిగే సప్తగిరి బస్సుల్లో ఉచిత ప్రయాణం వర్తించదు. నాన్ స్టాప్, ఇతర రాష్ట్రాలకు తిరిగే అంతరాష్ట్ర బస్సు సర్వీసుల్లో కూడా ఉచితం వర్తించదు. సూపర్ లగ్జరీ, ఆల్ట్రా డీలక్స్, సప్తగిరి ఎక్స్ ప్రెస్, స్టార్ లైనర్, ఏసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వర్తించదు. అన్ని బస్సుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. కండక్టర్లకు బాడీ వోర్న్ కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేసింది.

# ఏపీలో ఆరు జిల్లాల మార్పుపై సర్కార్ కసరత్తు

పి.నారాయణ, వంగలపూడి అనిత, బీసీ జనార్దన్‌రెడ్డిలు సభ్యులుగా ఉన్నారు. తాజాగా ఇటీవల జరిగిన కేబినెట్ భేటీలో జిల్లాల పునర్విభజనకు సంబంధించిన అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రస్తావించడం, నెల రోజుల్లో నివేదిక ఇవ్వాలని కేబినెట్ సబ్ కమిటీని ఆదేశించడంతో జిల్లాల సంఖ్య పెరుగుతుందని చర్చ జరుగుతోంది. కొత్త జిల్లాల ఏర్పాటులో గత ప్రభుత్వం కొన్ని తప్పులు చేసిందన్న అభిప్రాయం కూటమి నేతల్లో ఉంది. జిల్లాల పునర్విభజనపై ప్రభుత్వం కసరత్తు చేస్తున్న నేపథ్యంలో పలు జిల్లాలు, మండలాలకు సంబంధించిన డిమాండ్‌లు తెరపైకి వచ్చాయి. ప్రధానంగా ప్రకాశం జిల్లాలో పశ్చిమ ప్రాంతాన్ని మార్కాపురం కొత్త జిల్లాగా ఏర్పాటు చేయాలనే డిమాండ్ గత ఐదేళ్లుగా వినిపిస్తోంది. ఈ మేరకు ఎన్నికల ప్రచారంలో కూడా చంద్రబాబు కొత్త జిల్లా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. యర్రగొండపాలెం, కనిగిరి, మార్కాపురం, గిద్దలూరు, దర్శి నియోజకవర్గాలను కలిపి జిల్లా ఏర్పాటు చేయాలనే డిమాండ్ ఉంది. ఈ అంశం కూడా ప్రస్తుతం తెరపైకి వచ్చింది. అన్నమయ్య జిల్లాకు సంబంధించి రాయచోటి కాకుండా రాజంపేట ప్రధాన కేంద్రంగా ఉండాలనే డిమాండ్ వినిపిస్తోంది.

పశ్చిమ గోదావరి జిల్లాకు నర్సాపురాన్ని ప్రధాన కేంద్రంగా ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. కానీ భీమవరాన్ని పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన కేంద్రంగా ప్రకటించారు. ఇటు శ్రీసత్యసాయి జిల్లాకు సంబంధించి హిందూపురాన్ని జిల్లా కేంద్రంగా చేయాలని ప్రజలు అడుగుతున్నారు. ప్రస్తుతం శ్రీసత్యసాయి జిల్లా ప్రధాన కేంద్రంగా పుట్టపర్తి ఉంది.

వీటన్నింటిపై మంత్రివర్గ ఉప సంఘం కసరత్తు చేస్తోంది. ఈ క్రమంలో జిల్లాల సంఖ్య 26 నుంచి 32కి పెరిగే అవకాశం ఉందని, కొన్ని జిల్లాల స్వరూపం మారనుందని తెలుస్తోంది. ప్రస్తుతం కృష్ణాజిల్లాలో ఉన్న పెనమలూరు, గన్నవరం నియోజకవర్గాలను ఎన్టీఆర్ జిల్లాలోకి మార్చే అలోచనను ప్రభుత్వం చేస్తోందని అంటున్నారు. అద్దంకి, కందుకూరు నియోజకవర్గాలను మళ్లీ ప్రకాశం జిల్లాలోకి మార్పు చేయనున్నారు.

కొత్తగా అమరావతి, గూడూరు, ఆదోని, పలాస, మదనపల్లి, మార్కాపురం జిల్లాలు వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. జిల్లా కేంద్రాల దూరం తగ్గించడం, పాలనా సౌలభ్యంకు సంబంధించి ప్రభుత్వం దృష్టి పెట్టింది. ప్రస్తుతం ఉన్న జిల్లాల నుంచి కొత్త జిల్లాలలోకి పలు నియోజకవర్గాలు మారనున్నాయని టాక్ నడుస్తోంది. త్వరలో మంత్రివర్గ ఉప సంఘం సమావేశమై తాజా పరిస్థితులు, కొత్త జిల్లాలు, సరిహద్దు మార్పులపై చర్చించనుంది.

అమరావతి కేంద్రంగా ఏర్పాటు అవుతున్న కొత్త జిల్లాలో పెదకూరపాడు, తాడికొండ, మంగళగిరి, నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాలను చేర్చనున్నారని సమాచారం. అలాగే పలాస జిల్లాలో ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి, పాతపట్నం, ఆదోని జిల్లాలో ఆదోని, పత్తికొండ, ఆలూరు, ఎమ్మిగనూరు, మంత్రాలయం, మదనపల్లి జిల్లాలో మదనపల్లి, పీలేరు, పుంగనూరు, తంబళ్లపల్లి, మార్కాపురం జిల్లాలో మార్కాపురం, ఎర్రగొండపాలెం, గిద్దలూరు, కనిగిరి, దర్శి నియోజకవర్గాలు ఉండనున్నాయి.

# ఎన్నికల వేళ వైసీపీకి హైకోర్టు షాక్

విచారణకు స్వీకరించింది. ఈ ఉప ఎన్నికల్లో పోలింగ్ బూత్‌ల మార్పులో జోక్యాన్ని ఏపీ హైకోర్టు నిరాకరించింది. ఈ జడ్పీటీసీ ఎన్నికల్లో ఆరు పోలింగ్ బూత్‌లు మార్చాలంటూ లేళ్ల అప్పిరెడ్డి తన పిటిషన్‌లో స్పష్టం చేశారు. అయితే మరికొన్ని గంటల్లో పోలింగ్ జరుగుతుందని హైకోర్టుకు ఎన్నికల సంఘం తరపున న్యాయవా దులు స్పష్టం చేశారు. అంతేకాదు.. ఎన్నికల ప్రక్రియ సైతం ప్రారంభమైందని కోర్టుకు వారు వివరించారు. ఈ నేపథ్యంలో ఏపీ హైకోర్టు పై విధంగా కీలక నిర్ణయం తీసుకుంది. ఉమ్మడి వైఎస్ఆర్ కడప జిల్లాలోని పులివెందుల్లో జరగనున్న జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లన్నీ పూర్తి చేసినట్లు జిల్లా ఉన్నతాధికారులు వెల్లడించారు. సోమవారం పులివెందుల్లో ఉన్నతాధికారులు మాట్లా డుతూ.. మండల కేంద్రం నుంచి పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు తోపాటు ఇతర పోలింగ్ సామాగ్రి చేరుకున్నాయని వివరించారు. మంగళవారం పులివెందుల జడ్పీటీసీ పరిధిలోని ఆరు గ్రామ పంచాయతీల పరిధిలోని 15 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ జరగనుంది. మొత్తం 10,601 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఈ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు మొత్తం 100 మంది ఎన్నికల అధికారులు, సిబ్బందిని వినియోగించనున్నారు. ఇక పులివెందుల జడ్పీటీసీ పరిధిలోని గ్రామాలు సమస్యాత్మకం కావడంతో.. దాదాపు 700 మందితో భారీ భద్రతను పోలీస్ శాఖ కసరత్తు చేస్తోంది. మరోవైపు ఈ జడ్పీటీసీ ఎన్నికలను అటు అధికార కూటమితోపాటు ఇటు వైసీపీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. దీంతో ఈ ఎన్నికలపై రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఉత్కంఠత నెలకొంది.

# ఏపీలో పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు

**- రాష్ట్రంలో దంచికొడుతున్న వానలు - పలుచోట్ల స్తంభించిన రాకపోకలు**

మన గళం డెస్క్ : బంగాళాఖాతంలో వెనువెంటనే అల్పపీడనాలు ఏర్పడేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి. నైరుతి బంగాళాఖాతంలో బుధవారం అల్పపీడనం ఏర్పడే అవకాశముందని భారత వాతావరణ విభాగం తెలిపింది. దీని ప్రభావంతో రాబోయే ఆరు రోజుల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు పడొచ్చని పేర్కొంది. గురు, శుక్రవారాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఈ నెల 18న మరో అల్పపీడనం ఏర్పడుతుందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. దీంతో ఈ నెలాఖరు వరకు రాష్ట్రంలో వర్షాలు కురుస్తాయని అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే ఏపీలో పలు ప్రాంతాల్లో వానలు దంచికొడుతున్నాయి. ఎడతెరిపిలేని వర్షాల కారణంగా జనజీవనం స్తంభించింది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రహదారులపైకి వరద నీరు రావడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరోవైపు నదులు, వాగులు, వంకలు ఉప్పొంగి ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. పలుచోట్ల పంటలు నీట మునిగాయి. దీంతో అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి రాయలసీమ జిల్లాల్లో వర్షాలు జోరుగా కురుస్తున్నాయి. వైఎస్సార్ కడప జిల్లాలో వానలు దంచికొడుతున్నాయి. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు పెన్నా నది ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. సిద్ధవట వద్ద నది పరవళ్లు తొక్కుతోంది. కొంతకాలంగా వర్షాభావంతో ఎడారిని తలపించిన పెన్నా నది ఒక్కసారిగా జలకళను



సంతరించుకుంది. క్రమంగా నీటిమట్టం పెరుగుతోంది. ఈ దృశ్యాన్ని చూసేందుకు సందర్శకులు భారీగా తరలివస్తున్నారు. నది వద్ద సెల్ఫీలు తీసుకుంటూ సరదగా గడుపుతున్నారు.

మరోవైపు వైఎస్సార్ కడప జిల్లాలో జలపాతాలు సవ్వడి చేస్తున్నాయి. కొండాపురం మండలం చామలూరు వద్ద బాలప్పకోన సమీపంలోని ఎర్రమలకొండల పైనుంచి దిగువకు నీరు దూకుతూ కనువిందు చేస్తోంది. చుట్టూ దట్టమైన అడవి మధ్యలో ఎత్తైన కొండపై నుంచి సుమారు 30 అడుగుల కిందికి పాలనురగలా పడుతోంది. దాదాపు ఆరేళ్ల తర్వాత జలపాతం కనువిందు చేయడంతో దానిని తిలకించేందుకు స్థానికులతో పాటు పర్యాటకులు తరలి వస్తున్నారు. చాపాడు మండలం సీతారామపురం వద్ద కుందూనదిపై ఉన్న వంతెన ప్రమాదకరంగా మారింది. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి వస్తున్న వరద నీటితో పాటు కర్నూలు, నంద్యాల, వైఎస్సార్ కడప జిల్లాల్లో కురుస్తున్న వర్షాలతో కుందూ పరివాహక ప్రాంతంలోని వాగులు, వంకల నుంచి నీరు వచ్చి చేరుతోంది. ఫలితంగా సీతారామపురం వద్ద దాదాపు 18,000ల క్యూసెక్కుల వరద వస్తున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.

మంగళవారం
12 - 08 - 2025
మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

## టిడ్కో లబ్ధిదారులకు గృహాలు కేటాయించాలి



మనగళం, కర్నూలు సిటీ : టిడ్కో లబ్ధిదారులకు ఇల్లు కేటాయించకుండా ప్రజాధనాన్ని పాలకులు దుర్వినియోగం చేస్తున్నారని సీపీఎం జిల్లా కార్యదర్శి డి. గౌస్ దేశాయ్ విమర్శించారు. సోమవారం సీపీఎం ప్రతినిధుల బృందం జిల్లా కార్యదర్శి డి. గౌస్ దేశాయ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి. రాముడు, జిల్లా కమిటీ సభ్యులు ఎం. రాజశేఖర్, ఎన్ అలివేలు, సి. గురు శేఖర్ టిడ్కోఇళ్లను సందర్శించారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులు సమస్యలను పరిశీలించారు. టిట్కో ఇళ్లలో నివసిస్తున్న ప్రజతో సీపీఎం బృందం సభ్యులు మాట్లాడారు. తాగడానికి నీళ్లు లేవని ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. . రెండు రోజులకు ఒకసారి ట్యాంకర్ పంపుతున్నారని, ఇక్కడ దొంగల భయం ఉందన్నారు. కాపురాలు చేయని ఇళ్లు తలుపులు చెదలు పట్టిపోతున్నాయి. పిచ్చి మొక్కలు కంప చెట్లు మొలిచి పాములు కాపురం చేస్తున్నాయని విచారం వ్యక్తం చేశారు. రవాణా సౌకర్యం లేదు, వీధిలైట్లు లేవు, మార్కెట్ లేదు, పాఠశాల, వైద్యశాల, అంగన్వాడీ కేంద్రం తేదన్నారు. డబ్బులు కట్టించుకుని ఇల్లు కేటాయించకపోవడంతో బ్యాంకు అధికారులు నోటీసులు పంపుతున్నారని వాపోయారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు మాట్లాడుతూ 2015 నుండి 2016 సంవత్సరం మధ్యకాలంలో ప్రజలు సొంత ఇంటి కల నెరవేరుతుందని ఎంతో ఆశతో డబ్బులు చెల్లించి పది సంవత్సరాలుగా ఎదురు చూపులు చూడడం తప్ప ఒరిగిందేమీ లేదని విమర్శించారు.టిడ్కో గృహాలు కూలిపోకముందే కూటమి ప్రభుత్వం మరమ్మతులు చేయించి లబ్ధిదారులకు ఇల్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.

## కేఈ కృష్ణమూర్తిని కలిసిన టీడీపీ నేతలు

మనగళం, కర్నూలు సిటీ : తెలుగుదేశంపార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు, మాజీ ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తిని కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి, కూడా చెర్మెన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు. వివిధ సమస్యలపై చర్చించారు. కేఈ కృష్ణమూర్తి వారికి వివిధ సూచనలు చేశారు. ఈ సందర్భంగా టీడీపీ నేతలు కేఈ కృష్ణమూర్తిని సత్కరించారు.



## మున్సిపల్ పార్క్‌ను అభివృద్ధి చేయాలి

మనగళం, కర్నూలు కార్పొరేషన్ : కర్నూలు నగరం నిర్మల్ నగర్ ఏరియాలో మున్సిపాలిటీ పార్క్ ను అభివృద్ధి చేయాలని కోరుతూ సోమవారం డీవైఎఫ్ఐ నగర కమిటీ ఆధ్వర్యంలో నాయకులు కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. అధికారుల నిర్లక్ష్యం వలన చాలా సంవత్సరాలుగా ఈ పార్క్ ఎటువంటి అభివృద్ధికి నోచుకోవడం లేదని, తాగుబోతులకు అడ్డాగా మారిందని నాయకులు కమిషనర్ కు తెలిపారు. చుట్టుపక్కల నివసించే ప్రజలకు ఇబ్బందికరంగా మారిందని, పార్క్ ను తీర్చిదిద్ది ఉపయోగంలోకి తేవాలని నాయకులు కమిషనర్ ను కోరారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నగర ఉపాధ్యక్షులు రాజా, వీరేశ్, వార్డు నాయకులు వెంకటేష్,దుర్గేష్, గాడెప్ప తదితరులు పాల్గొన్నారు.

## హెచ్.ఐ.వీపై అవగాహన కల్పించాలి

మనగళం, కర్నూలు సిటీ : యువతలో హెచ్.ఐ.వీ, డ్రగ్స్ ప్రమాదాలపై అవగాహన కల్పించే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ అండ్ టి బి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో హెచ్ఐవి/ఎయిడ్స్ నిర్మూలనకు అమలు చేస్తున్న సమగ్ర వ్యూహాలకు సంబంధించిన పోస్టర్ ను జిల్లా కలెక్టర్ , జాయింట్ కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యూత్ ఫెస్ట్ -2025 కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఉన్నటువంటి యువతీ యువకులకు 60 రోజుల పాటు అవగాహన కల్పించాలన్నారు. పాఠశాలలలో, కళాశాలలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. శాంతి కళ, జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ అండ్ టి బి అధికారి డాక్టర్ ఎల్. భాస్కర్, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ అలీ హైదర్, ప్రెడ్ సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ మునీర్ అహమ్మద్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హర్ ఘర్ తిరంగా సెల్ఫీ పాయింట్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్




మనగళం, కర్నూలు సిటీ : కలెక్టరేట్ లో హర్ ఘర్ తిరంగా సెల్ఫీ పాయింట్ ను సోమవారం జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ప్రారంభించారు. జాతీయ జెండాను చేతబూని సెల్ఫీ తీసుకున్నారు. అందరూ సెల్ఫీ తీసుకొని వెబ్ సైట్ లో అప్లోడ్ చేయవలసిందిగా జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. అలాగే ప్రజా ఫిర్యాదుల కు వచ్చిన ప్రజలు కూడా సెల్ఫీ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య, డీఆర్ఓ వెంకట నారాయణమ్మ, సెట్కూర్ సీఈవో వేణుగోపాల్, జిల్లా టూరిజం అధికారి లక్ష్మీనారాయణ సెల్ఫీ తీసుకున్నారు.

## జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి



మనగళం, కర్నూలు కలెక్టరేట్ : జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకొని భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో నైపుణ్యం అభివృద్ధి, శిక్షణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న జాబ్ మేళా పోస్టర్లను జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్టు 14వ తేదీన వివిధ రకాల 11 ప్రైవేటు కంపెనీలలో ఉన్న 500 ఖాళీలను భర్తీ చేసేందుకు డాక్టర్స్ కాలనీ బి.కాంప్ లోని ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉ.9:30 గం.ల నుండి సా.4గం.ల వరకు జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందన్నారు. 18 సం.ల నుండి 35 సం.ల లోపు యువతీ, యువకులు పదవ తరగతి నుండి డిగ్రీ, ఐటిఐ, డిప్లొమా,బిటెక్, పిజి విద్యార్హతతో జాబ్ మేళాలో పాల్గొని ఉపాధి పొందాలని సూచించారు. జాబ్ మేళాలకు సంబంధించి పూర్తి వివరాల కోసం 7780478910, 9059290821నంబర్లను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డీఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ , జిల్లా ఉపాధి కల్పన అధికారి దీప్తి, నైపుణ్య అభివృద్ధి శిక్షణా అధికారి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలి

మనగళం, కర్నూలు సిటీ : ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నేపద్యంలో ఆటో కార్మికులకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో డ్రైవర్లు సోమవారం నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియాకు నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు వి ఏసురత్నం,ఆటోవర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్నత చదువులు చదువుకున్న నిరుద్యోగులు ప్రైవేట్ ఫైనాన్సర్స్ వద్ద అప్పులు, బ్యాంకుల్లో లోన్లు తీసుకొని ఆటోలు కొనుగోలు చేశారని గుర్తు చేశారు. ప్రతినెల ఇ.ఎం.ఐలు చెల్లిస్తూ, కుటుంబాలను పోషించుకుంటూ జిల్లాలో సుమారు ప్రత్యక్షంగా, పరోక్షంగా 30 వేల కుటుంబాలు స్వయం ఉపాధి పొందుతున్నాయన్నారు. ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తే ఆటో డ్రైవర్లకు బాడుగలు తగ్గుతాయని, ఆటో కార్మికుల ఉపాధి దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న ప్రతి ఆటో కార్మికుడికి వాహన మిత్ర పథకం కింద సంవత్సరానికి రూ. 25,000 ఇచ్చి ఆదుకోవాలని కోరారు. అదేవిధంగా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు వి ఏసురత్నం, ఏపీ ఆటో ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి( సీఐటీయూ) లక్ష్మణ్, ఆటో యూనియన్ నాయకులు నాగరాజు, ఎల్లాసుబ్బుడు, నాగేంద్ర, సురేష్,గంగయ్య,బాలు, ఓబులేసు, స్వామన్న తదితరులు పాల్గొన్నారు.

## అనాథ పిల్లలకు కుటుంబ వాతావరణం కల్పించడమే లక్ష్యం



మనగళం, కర్నూలు సిటీ : అనాథ పిల్లలకు కుటుంబ వాతావరణం కల్పించడమే ఫోస్టర్ అడాప్షన్ కార్యక్రమం ముఖ్య లక్ష్యమని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో ఫోస్టర్ అడాప్షన్ పోస్టర్ ను జిల్లా కలెక్టర్ , జాయింట్ కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఫోస్టర్ అడాప్షన్ అనేది తల్లిదండ్రుల సంరక్షణ లేని పిల్లలకు తాత్కాలిక ఇల్లు, సంరక్షణ అందించే వ్యవస్థన్నారు. పిల్లలు వివిధ కారణాలవల్ల తమ కుటుంబాలతో ఉండలేనప్పుడు ఫోస్టర్ అడాప్షన్ ద్వారా తీసుకునే తల్లిదండ్రులు వారికి ప్రేమ, భద్రత, స్థిరత్వం అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. బి. నవ్య, , జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారి పీ.విజయ, డిసిపిఓ టీ.శారద తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

- ప్రతి శుక్రవారం నిర్దేశించిన మండలంలో రెవెన్యూ గ్రీవెన్స్
- ప్రజల్లో సానుకూల స్పందన వచ్చేలా చర్యలు తీసుకోవాలి
- అర్జీ దారులతో మర్యాదగా వ్యవహరించాలి
- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



మనగళం, కర్నూలు కలెక్టరేట్ : ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అధికారులు ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా సూచించారు. రెవెన్యూ శాఖకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం ప్రతి శుక్రవారం నిర్దేశించిన మండలంలో రెవెన్యూ గ్రీవెన్స్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పీజీఆర్ ఎస్ ద్వారా రెవెన్యూ శాఖకు సంబంధించిన దరఖాస్తులు ఎక్కువగా వస్తున్న నేపథ్యంలో వాటికి మండల స్థాయిలోనే పరిష్కారం చూపేందుకు ప్రతి శుక్రవారం నిర్దేశించిన ఒక మండలంలో రెవెన్యూ గ్రీవెన్స్ ను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ గ్రీవెన్స్ కు జాయింట్ కలెక్టర్, సంబంధిత ఆర్డీవో హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుండి అర్జీలను స్వీకరించడంతో పాటు ఇప్పటివరకు మండలాలలో వచ్చిన అర్జీలను ఏ విధంగా పరిష్కరించారనే విషయాలను పరిశీలిస్తారని కలెక్టర్ తెలిపారు. ఇందుకు సంబంధించి షెడ్యూల్ రూపొందించాలని కలెక్టర్ డీఆర్ఓ ను ఆదేశించారు. అదే విధంగా ప్రభుత్వ పథకాలను సక్రమంగా అమలు చేసి సానుకూల స్పందన వచ్చేలా చూడాలన్నారు. పెన్షన్ లలో 85 శాతం మాత్రమే సంతృప్తి ఉందని మిగిలిన 15% ఎందుకు అసంతృప్తి ఉందో పరిశీలించాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. అలాగే సివిల్ సప్లైస్, హాస్పిటల్స్, పారిశుద్ధ్యం టెంపుల్స్ తదితర అంశాల్లో కూడా ప్రజల్లో సానుకూల స్పందనను పెంచేలా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి అర్జీని తప్పకుండా ఆన్లైన్ లో ఎంట్రీ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గత వారంలో వచ్చిన అర్జీలను ఆన్లైన్ లో ఎందుకు ఎంట్రీ చేయలేదని కలెక్టర్ వెల్దుర్తి, గూడూరు, కృష్ణగిరి మండలాల తహసీల్దార్ లను ప్రశ్నించారు.

సమస్యల పరిష్కారం కోసం "పల్లెకు పోదాం" కార్యక్రమం

జిల్లాలో గ్రామాల్లో సమస్యల పరిష్కారం కోసం "పల్లెకు పోదాం" కార్యక్రమం త్వరలో నిర్వహించనున్నామని కలెక్టర్ తెలిపారు. ఇందుకోసం 83 మంది అధికారులను నియమించామన్నారు. గ్రామాల్లో తాగునీరు,వైద్య ఆరోగ్యం, అంగన్వాడీ స్కూల్స్, హాస్టల్స్, హౌసింగ్, పారిశుద్ధ్యం తదితర అంశాలపై అధికారులు తనిఖీ చేసి అందుకు సంబంధించిన నివేదికను పల్లెకి పోదాం పోర్టల్ లో పొందుపరుస్తారన్నారు. ఆ సమస్యలకు పరిష్కారం చూపే విధంగా తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డీఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పీడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకుడిని పూజించి పర్యావరణాన్ని రక్షించండి

- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

మనగళం, కర్నూలు : జిల్లా ప్రజలు మట్టి వినాయకుడిని పూజించి పర్యావరణాన్ని రక్షించడంలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో మట్టి వినాయకుణ్ణి పూజిద్దాం పర్యావరణాన్ని రక్షిద్దాం అనే నినాదంతో కూడిన పోస్టర్‌ను కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వినాయక చవితి పండుగను పర్యావరణానికి హాని కలిగించకుండా జరుపుకోవాలన్నారు. రసాయనాలతో చేసిన విగ్రహాలకు బదులుగా మట్టి విగ్రహాలను పూజించాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రసాయనాలతో చేసిన విగ్రహాలలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ (పీఓపీ) వినియోగం వల్ల పర్యావరణానికి పెను నష్టం వాటిల్లుతోందన్నారు. పీఓపీ విగ్రహాల తయారీలో ఉపయోగించే జిప్సం, సల్ఫర్, మెగ్నీషియం, సీసం వంటి రసాయనాలు అత్యంత ప్రమాదకరమైనవన్నారు. రసాయనాలు కలిపిన నీటితో ఊపిరితిత్తుల సమస్యలు, కంటి సమస్యలు సంభవిస్తాయన్నారు. ఈ విషయం పై అవగాహన కల్పించడంతో పాటు మట్టి గణపతి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేసేందుకు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు చర్యలు చేపట్టారన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, డీఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ కిషోర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసులో నిందితుడి అరెస్ట్




మనగళం, కర్నూలు బుధవారపేట బుడగ జంగాల కాలనీలో రుద్రాక్షల ఎల్లమ్మ గత శుక్రవారం కన్న కొడుకు చేతిలో హత్య కు గురైంది.నిందితుడు రుద్రాక్షల జమ్మన్న ను ఈరోజ కర్నూల్ 3 టౌన్ పోలీస్ స్టేషన్ %జ×%, పి. శేషయ్య గారు వెతుకుతూ, సదరు ముద్దాయి 11.08.2025 వ తేదీ దినేష్, %ఎ=హా -% భుదవారపేట-3, 39వ సచివాలయం, 16వ వార్డ్, కర్నూల్ ద్వారా ఫిర్యాదుదారు సమక్షంలో పట్టుబడగా, మధ్యాహ్నం 12.00 గంటలకు అరెస్టు చేసి, మూడో అదనపు న్యాయమూర్తి కోర్టుకు పంపించబడింది.

## గడువులోపు అర్జీలను పరిష్కరించాలి




మనగళం, కర్నూలు కార్పొరేషన్ : ప్రజల నుండి వచ్చే అర్జీలను గడువులోగా పరిష్కరించాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 23 అర్జీలను వచ్చాయి. వాటి పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, టిపిఆర్ఓ శ్రీనివాసులు, ఆర్ఓ వాజిద్, తదితరులు పాల్గొన్నారు.

వచ్చిన అర్జీల్లో కొన్ని..

నిర్మల్ నగర్‌లోని మున్సిపల్ పార్కును అభివృద్ధి చేయాలని డెమోక్రటిక్ యూత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు హుస్సేన్, వెంకటేష్, రాజు, తదితరులు వినతి పత్రం అందజేశారు. జోహపురం హౌసింగ్ బోర్డు కాలనీ నందు రెండు పార్కులను అభివృద్ధి చేయాలని నరసింహ, రాజేశ్వరి, ప్రణీల్ రెడ్డి విన్నవించారు. తనపై ఆన్‌లైన్‌లో పలు అసెస్మెంట్‌లు ఉన్నట్లు చూపిస్తున్నాయని, వాటిని తొలగించాలని ఓర్వకల్లు మండలం బైరపురం గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు ఫిర్యాదు చేశారు. 13వ వార్డు బంగారు పేట నందు శ్రీరామ టాకిస్ నుండి ఆర్‌యస్ రోడ్డు వరకు డ్రైనేజీ కాలువలు నిర్మించాలని, తాగునీటి పైప్‌లైన్ మెరుగుపరచాలని స్థానికులు రమణ, ఆయోషా, లక్షణమ్మ విన్నవించారు. 19వ వార్డు రామ్‌నగర్ నందు సీసీ రోడ్లు నిర్మించాలని స్థానికులు అబ్దుల్ జబ్బార్ వినతి పత్రం అందజేశారు.

## టీబీ వ్యాధి గ్రస్తులకు పౌష్టికాహారం అందించండి

– హెచ్ఐవీ, సిఫిలిస్ వ్యాధుల నిర్మూలనకు కృషి చేయాలి
– జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



మనగళం, నంద్యాల కలెక్టరేట్ : లిజిల్లాలో ఉన్న టీబీ వ్యాధి గ్రస్తులకు స్వచ్ఛందంగా పౌష్టికాహారం అందించి వారి ఆరోగ్య పరిరక్షణకు చేయూత అందించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో.. హెచ్ఐవీ, సిఫిలిస్, టీబి వ్యాధి నిర్మూలనకు సంబంధించి అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న టీబీ వ్యాధి గ్రస్తుల ఆరోగ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ చేయూత అందించాలన్నారు. టీబీ వ్యాధిగ్రస్తుల శ్రేయస్సు కోసం ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ అనే పథకం ద్వారా తోడ్పాటు ఇవ్వడం జరుగుతోందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 800 మంది వ్యాధి గ్రస్తులకు నెలకు రూ.500/- చొప్పున తోడ్పాటు ఇవ్వడం జరుగు జరుగుతోందన్నారు. నంద్యాల పార్లమెంటు సభ్యులు బైరెడ్డి శబరి 30 మంది టీబీ పేషెంట్లకు పౌష్టికాహారం ఇచ్చేలా దత్తత తీసుకున్నట్లు చెప్పారు. జిల్లాలో హెచ్ఐవీ, సిఫిలిస్ వ్యాధుల నిర్మూలనకు కూడా బాధ్యతాయుతంగా కృషి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ నెల 12న అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా నిర్వహించే కార్యక్రమాలలో భాగంగా ప్రతి గ్రామం, మండలాల్లో, కళాశాలల్లో క్యాంపులు నిర్వహించి ప్రజలకు విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం హెచ్ఐవీ నిర్మూలనకు సంబంధించిన పోస్టర్లను అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, డిఆర్ఓ రాము నాయక్, అదనపు డిఎంహెచ్ఓ శారద తదితరులు పాల్గొన్నారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం



– కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

మనగళం, కర్నూలు క్రైం : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశించారు. కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుంచి జిల్లా ఎస్పీ వినతులను స్వీకరించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి మొత్తం 81 ఫిర్యాదులు వచ్చాయని పోలీసులు తెలిపారు.

మోసం చేశారు.. న్యాయం చేయండి

కర్నూలు అశోక్ నగర్ కు చెందిన వినయ్ కుమార్ నా భార్యకు కడప రిమ్స్ లో స్టాఫ్ నర్స్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి రూ. 1 లక్ష 50 వేలు తీసుకొని మోసం చేశాడని నంద్యాల పట్టణానికి చెందిన ప్రదీప్ ఫిర్యాదు చేశారు. ఆధార్ సెంటర్ ఇప్పిస్తామని చెప్పి కర్నూలు బుధవార పేట కు చెందిన బోయ రాజశేఖర్ రూ. 60 వేలు తీసుకొని మోసం చేశాడని మంత్రాలయానికి చెందిన వీరేష్ ఫిర్యాదు చేశారు. పసుపుల గ్రామం కు చెందిన పకిడి ఖాజా పొగాకు కొనుగోలు చేసి అమ్ముకుని డబ్బులు ఇవ్వడం లేదని కర్నూలు మండలం, పసుపుల గ్రామానికి చెందిన సుల్తాన్ ఫిర్యాదు చేశారు. కర్నూలుకు చెందిన రవీంద్ర అనే వ్యక్తి పాతబస్తీ, పూల బజారు కు చెందిన కొంతమంది మంది మహిళల నుండి ఆధార్ కార్డు , పాన్ కార్డు, సిమ్ కార్డు, ఫోటోలు తీసుకుని, ఒక్కొక్కరి కి రూ. 5 వేలు, 10 వేల మాదిరిగా ఇచ్చి బ్యాంక్ ఖాతాలు ఓపెన్ చేస్తూ వారికి తెలియకుండా వారి పేర్ల మీద ఏసీలు , టీవీలు , సెల్ ఫోన్ లు తీసుకొని మోసాలకు గురి చేస్తున్నాడని కర్నూలు, వడ్డే గేరికి చెందిన షేక్ సన ఫిర్యాదు చేశారు. మాకు ప్రాణ రక్షణ కల్పించి న్యాయం చేయాలని కర్నూలు మండలం, సూదిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన చిట్టెమ్మ ఫిర్యాదు చేశారు. ఫోర్జరీ పట్టదారు పుస్తకాలు తయారు చేసుకుని రాజు, మహేష్ అనే వ్యక్తులు ఆస్తి ని ఆక్రమించుకోవాలని నన్ను, మా నాన్నమ్మ ను కొట్టి చంపుతామని బెదిరిస్తున్నారని ఆదోని పట్టణం కు చెందిన రాహుల్ ఫిర్యాదు చేశారు. చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హామీ ఇచ్చారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా, సీఐలు పాల్గొన్నారు.

# మనీ మేనేజ్మెంట్ పై విద్యార్థులకు అవగాహన అవసరం

– జనతా ఫౌండేషన్ వ్యవస్థాపకులు కొత్తూరు సత్యం



మనగళం, కర్నూలు సిటీ : విద్యార్థి దశలోనే మనీ మేనేజ్మెంట్ పై అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరమని జనతా ఫౌండేషన్ వ్యవస్థాపకులు కొత్తూరు సత్యనారాయణ గుప్తా తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలో విద్యాబోధనతో పాటు కొన్ని సామాజిక అంశాలు మెలకువలు నేర్పించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా సంపాదించే సంపాదన ప్రకారం ఖర్చులను ఎలా భరించాలి ఎలా బయటపడాలి ఫైనాన్షియల్ గా గట్టిగా ఉండాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సరైన ప్లానింగ్ లేకపోవడం వలనే నెలాఖరికి వచ్చే జీతం మొత్తం కూడా అయిపోతుంది అని ఆయన తెలిపారు. దీనికోసం తిరిగి అప్పులు చేయాల్సిన పరిస్థితి ఉంటుందని, అందుకు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ఎలా వ్యవహరించాలి అనే అంశాలపై అవగాహన కలిగిస్తే ఫైనాన్షియల్ గా స్టేటస్ బాగుంటుందని ఆయన తెలిపారు. భవిష్యత్తులో ఎలాంటి ఆర్థిక సమస్యలు రాకుండా ఉండాలంటే కొన్ని టిప్స్ ఎంతో అవసరమన్నారు. చాలామంది బ్రాండెడ్ ఐటమ్స్ కోసం చాలా ఖర్చు పెడుతుంటారని, చివరకు ఆర్థికంగా ఇబ్బందులు పడుతూనే ఉన్నారని గుర్తు చేశారు. జీవితంలో లైఫ్ స్టైల్ కోసం ఖర్చులు పెట్టడం మొదలుపెడితే దానికి ముగింపు ఉండదని ఆయన తెలిపారు. సేవింగ్స్ చేయకపోతే భవిష్యత్తులో ఎన్నో సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుందని, అనుకోకుండా ఏదైనా సమస్య వస్తే దానిని ఎలా పరిష్కరించుకోవాలి అన్న అంశాలపై అవగాహన కలిగించేందుకు ప్రతి పాఠశాలలో కాలేజీలో శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు.

# ఆశ కార్యకర్తలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలి. జిల్లా కార్యదర్శి రమణ కుమారి



మన గళంప్యాపిలి మండలం జల్దుర్గం పి. హెచ్. సి సెంటర్లో ఆశా కార్యకర్తల సమావేశం గార్లదిన్నె లక్ష్మీదేవి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమణకుమారి %జ×ఖ% ప్యాపిలి మండల ప్రధాన కార్యదర్శి %బా.ూా%. చిన్న రహిమాన్, గార్లు మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు కనీస వేతనం 26 వేలు రూపాయలు ఇవ్వాలని, 18 సంవత్సరాల నుండి ఆశా వర్కర్ గా పనిచేస్తున్న నేటికీ వేతనం పెరగడం లేదన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలి 10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ అమలు చేయాలి, ప్రతి ఒక్క ఆశ వర్కర్ కు కొత్త సెల్ ఫోన్ మరియు 5జి సిమ్ములులు ఇవ్వాలి, ఒప్పందం జీవోలు అమలు చేయాలి, మట్టి ఖర్చులకు జీవో అమలుచాలి, ఆశ వయస్సు 60 సంవత్సరాలు నిండు న టువంటి వారికి రిటైర్మెంట్ చేయరాదు ,62 సంవత్సరాల కు పెంచాలి, జీవో విడుదల చేయాలి,62 సంవత్సరాలు జీవో వచ్చేవరకు ఆశలకు రిటైర్మెంట్ చేయరాదు. ఆశా కార్యకర్తలకు రికార్డులను ప్రభుత్వమే ఇవ్వాలి, ప్రభుత్వ సెలవులు మరియు ప్రసనానంతర సెలవులను ఆశ కార్యకర్తలకు ఉండేటట్లు చూడాలి, డెలివరీ కేసుకు వచ్చినప్పుడు ఫ్యామిలీ ప్లానింగ్ గర్భవతులు చెకప్ సేవలందించడం కోసం వచ్చినప్పుడు ఆశాలకు రవాణా చార్జీలను మరియు రోజువారి ఖర్చులకు ఇవ్వాలి, గ్రామంలో పట్టణం ప్రాంతంలో ఎక్కువ జనాభా ఉన్న చోట అదనపు ఆశలను నియమించాలి, వేరే సచివాలయం లోకి ట్రాన్స్ఫర్ కావాలి, గల్లా పరీక్షల బాక్స్ ఆశలతో తెప్పించరాదన్నారు. ఈ సమావేశంలో మండల నాయకులు రాజకుమార్, సరోజమ్మ, సరస్వతి ,సుభద్ర, పద్మావతి, రాధమ్మ ,తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగినది అధ్యక్షులు :. లక్ష్మీదేవి, (గార్లదిన్నె) ఉపాధ్యక్షులు. కృష్ణవేణి( రామకృష్ణాపురం) కార్యదర్శి రామలక్ష్మి (బురుగల) సహాయ కార్యదర్శి దేవమ్మ ( హుసేనాపురం) కోశాధికారి నాగలక్ష్మి (ఊటకొండ) కమిటీ నెంబర్స్ కవిత, లక్ష్మి భాయ్, గుర్రమ్మ, ఫిరంబి ,కమల, సుబ్బలక్ష్మి, సునీత తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు రక్షణ కల్పించాలి

మనగళం, కర్నూలు సిటీ : మద్యపానాన్ని అరికట్టాలని, మహిళలకు రక్షణ కల్పించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ అలివేలు, జిల్లా నాయకురాలు పిఎస్ సుజాత ప్రభుత్వాన్ని కోరారు. ఐద్వా జిల్లా నాయకురాలు ఈ ఎల్ ఎస్ రత్నమ్మ అధ్యక్షత కర్నూల్ నగరంలోని 19 20 వార్డుల ఐద్వా రెండవ మహాసభ సోమిశెట్టి నగర్ లోని యూటీఎఫ్ ఆఫీస్ నందు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటికీ వరకట్న వేధింపులు, అత్యాచారాలు, యాసిడ్ దాడులతో భద్రత లేని జీవితంతో మహిళలు బిక్కుబిక్కు మంటూ బ్రతుకుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మద్యపాన నిషేధం చేయాలని అనేకపోరాటాలు చేసిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకుండా మద్యం షాపులను అర్ధరాత్రి 12 గంటల వరకు పర్మిషన్ ఇస్తూ దుర్మార్గంగా చట్టాలను చేస్తున్నారని విమర్శించారు. మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వాలు ఘోరంగా విఫలం చెందాయన్నారు. టీవీలు, సినిమాలలో మహిళలను విలన్ గా చూపించి తమ ఆత్మ గౌరవాన్ని కించపరుస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ సంస్కృతికి వ్యతిరేకంగా మహిళలు పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాబోయేరోజుల్లో మద్యపాన నిషేధం కోసం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సీపీఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ నరసింహులు, వార్డు కార్యదర్శి బి రాధాకృష్ణ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలు వంటింటికే పరిమితం అంటూ మనువాద సిద్ధాంతాన్ని అమలు చేయాలని దుర్మార్గంగా ఆలోచిస్తున్నాయని ఆరోపించారు. అదా నీ స్మార్ట్ మీటర్లు పెట్టి కుటుంబం పైన 17వేల రూపాయల భారం పడే విధంగా చేసిమళ్లీ 12,500 కోట్ల రూపాయలు అదనపు భారం వేయాలని చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం దుర్మార్గంగాయోచిస్తుందని విమర్శించారు. అనంతరం 17 మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షురాలుగా ఈ ఎల్ ఎస్ రత్నమ్మ, వార్డుఅధ్యక్షులుగా బీబీ, కార్యదర్శిగా సుగుణ, ఉపాధ్యక్షులుగా శకుంతలమ్మ, శాలమ్మ కళావతమ్మ, ముంతాజ్, మేరమ్మ, సహాయ కార్యదర్శులుగా నాగమ్మ, సుశీల, అనురాధ, మేరీ, యమునా, నన్నెమ్మ, మల్లేశ్వరి, సోమేశ్వరమ్మ, సంధ్య భాయ్ ని ఎన్నుకున్నారు.

# చిన్నతనం నుంచి యోగా సాధన చేయండి

– జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్





మనగళం, కర్నూలు సిటీ : విద్యార్థులు తమ చిన్నతనం నుంచే యోగాను సాధన చేయాలని, తద్వారా అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చునని జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్ అన్నారు. సోమవారం కర్నూలు జిల్లా యోగా సంఘం ఆధ్వర్యంలో అవుట్డోర్ స్టేడియం నందు జిల్లాస్థాయి యోగా పోటీలను జిల్లా సంఘం అధ్యక్షుడు అవినాష్ శెట్టి అధ్యక్షతన నిర్వహించారు. డీఈఓ శామ్యూల్ పాల్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు దినచర్యలో యోగా సాధన భాగం కావాలన్నారు. అనంతరం టోర్నమెంట్ డైరెక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను సెప్టెంబర్ మొదటి వారంలో ద్వారకా తిరుమల లో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధిస్తారని తెలిపారు. జిల్లావ్యాప్తంగా పోటీలకు 350 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా సంఘం కార్యదర్శి మునిస్వామి, ఒలంపిక్ సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి సునీల్ కుమార్, జిల్లా యోగ సంఘం సభ్యులకు లోకేష్, ఈశ్వర్ నాయుడు,లలన ప్రియ, విశ్వతేజ తదితరులు పాల్గొన్నారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

## ఆగస్టు 12న ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ
## వైద్యాధికారి డాక్టర్ శ్రీమంత్ మాదన్న



మన గళం కోడుమూరు: ఆరోగ్యవంతమైన పిల్లల కోసం ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల పిల్లలకు నులి పురుగుల నిర్మూలనకు ఆల్బెండగల్ 400ఎంజిలి మాత్రలులికో లోకేటెడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కోడుమూరు పరిధిలోని అన్ని అంగన్వాడి కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలో ఉన్న దాదాపు 13 వేల మంది పిల్లలకు ఈ మాత్రలు ఉచితంగా పంపిణీ చేయడం చేయడం జరుగుతుందని అని ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవలెనని వైద్యాధికారి డాక్టర్ శ్రీమంత్ మాదన్న తెలిపినారు . ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ నులిపురుగులు సోకిన పిల్లలు రక్తహీనత పోషకాల లోపం ఆకలి మందగించడం నీరసం మరియు ఆందోళన కడుపునొప్పి వికారం, వాంతులు విరోచనాలు బరువు తగ్గడం మున్నగు లక్షణాలు ఉంటాయని నులిపురుగుల సంక్రమణం తగ్గించడానికి చేతి గోళ్లను చిన్నవిగా శుభ్రంగా ఉంచుకోవాలని ,ఎప్పుడు శుభ్రమైన నీటిని త్రాగ వలెనని ఆహారాన్ని ఎప్పుడు కప్పి ఉంచవలెనని ,కూరగాయలు పళ్ళను శుభ్రమైన నీటితో కడగవలెనని బహిరంగ ప్రదేశాలలో మలవిసర్జన చేయకూడదని ఎప్పుడు మరుగు దొడ్డిని మాత్రమే ఉపయోగించవలెనని ఏదైనా తినక ముందు మరియు తిన్న తర్వాత మరుగుదొడ్డి వాడిన తర్వాత చేతులు సబ్బుతో శుభ్రంగా చేసు కోవలనని వివరించినారు. ఈ కార్యక్రమంలో కో లో కేటేడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య విస్తరణాధికారి కృష్ణమోహన్, హెల్త్ సూపర్వైజర్ కె.కమాల్ సాహెబ్ , ఉమా బాయి ,ఆరోగ్య కార్యకర్తలు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు మరియు ఆశలు పాల్గొన్నారు

## శ్రీ విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో ఘనంగా 'ఫ్రెషర్స్ డే' వేడుకలు

మన గళం,నందికోట్కూర్ : నగరంలోని శ్రీ విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో కొత్తగా చేరిన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ 'ఫ్రెషర్స్ డే' వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సి.ఐ. ప్రవీణ్ కుమార్ రెడ్డి, సి.ఐ. సుబ్రహ్మణ్యం ,రమణమ్మ మేడం , సుభద్ర మేడం, ప్రమీల మేడం హాజరయ్యారు. ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలను అలవర్చుకోవాలని సూచించారు. సమాజంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలంటే విద్య ఒక్కటే మార్గమని, అందుకు శ్రీ విజ్ఞాన్ కళాశాల చక్కటి వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. అనంతరం, విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. నృత్యాలు, పాటలు, నాటికలతో కళాశాల ప్రాంగణం సందడిగా మారింది. విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించి అందరి మన్ననలు పొందారు. కార్యక్రమం చివరలో విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, కరెస్పాండెంట్ గాంధీ నాయుడు ,, డైరెక్టర్లు పరమేశ్ ,డా. వినోద్ కుమార్ అధ్యాపకులు, సిబ్బంది, తల్లిదండ్రులు , విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం దిగ్విజయంగా పూర్తయిందని కళాశాల యాజమాన్యం తెలిపింది.



## ప్రభుత్వ వాహన డ్రైవర్ల కేంద్ర సంఘం సర్వసభ్య సమావేశం




మనగళం, కర్నూలు : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వాహన డ్రైవర్ల కేంద్ర సంఘం సర్వసభ్య సమావేశం గుంటూరు పట్టణ ఏపీ ఎన్జీవో భవనము నందు నిర్వహించారు. ఈ సమావేశమునకు 13 ఉమ్మడి జిల్లాల నుండి ప్రభుత్వ డ్రైవర్లు హాజరయ్యారు. ఇప్పటివరకు కేంద్ర సంఘ అధ్యక్షులుగా ఉంటున్న సంసాని శ్రీనివాసరావు పై అవిశ్వాసము ప్రకటించి పదవి నుండి తొలగించారు. ఆయన స్థానంలో రాష్ట్ర ప్రభుత్వ డ్రైవర్ల కేంద్ర సంఘ రమేష్ బాబును నియమిస్తూ ఏకగ్రీవంగా తీర్మానించారు. నూతనముగా కేంద్ర సంఘ రాష్ట్ర అధ్యక్షులుగా నియమించబడిన శ్రీ పి రమేష్ బాబును సన్మానించారు. సమావేశంలో గుంటూరు జిల్లా ఏపీ అంజి న్యూస్ జిల్లా అధ్యక్షుడు ఘంటసాల శ్రీనివాసరావు, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ కే షరీఫ్, సిటీ అధ్యక్షులు సూరి, గవర్నమెంట్ డ్రైవర్ కాన్ఫిడేషన్ జాతీయ అధ్యక్షుడు వై నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు అభివృద్ధికి నిధులు కేటాయించాలి

- జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులను సత్వరమే పూర్తి చేయాలి
- ఒంగోలులో జరిగే సీపీఐ రాష్ట్ర మహాసభలకు వేలాదిగా తరలి రండి
- సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య




మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు జిల్లా సమగ్ర అభివృద్ధికి రూ. 20వేల కోట్ల నిధులు విడుదల చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సీ.ఆర్.భవన్ నందు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మునెప్ప,ఎన్ లెనిన్ బాబు లతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకప్పటి ఆంధ్ర రాష్ట్ర రాజధాని, దేశానికి ఎంతో మంది నాయకులను అందించిన కర్నూలు జిల్లా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కర్నూలు జిల్లా సమగ్ర అభివృద్ధికి 20వేల కోట్ల నిధులు సాధించడం కోసం ఉద్యమాలకును సాగించాలని సిపిఐ 24 వ జిల్లా మహాసభల్లో తీర్మానించడం జరిగిందని గుర్తు చేశారు. పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు వేదవతి, గుండ్రేవుల, ఆర్డీఎస్ కుడి కాలువలను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. హంద్రీనీవా ప్రధాన కాలువ కింద ఉన్న 106 చెరువులకు నీరు ఇవ్వాలని, పందికోన, క్రిష్ణగిరి రిజర్వాయర్ల కింద ఆయకట్టు స్థిరీకరణ పనులు పూర్తి చేయాలన్నారు. కర్నూల్ ప్రభుత్వ సర్వజన వైద్యశాలను ఏయిమ్స్ తరహాలో అభివృద్ధి చేయాలని, దానికోసం అధిక నిధులు కేటాయించాలన్నారు. కర్నూలు జిల్లా ఓర్వకల్ మండలం పారిశ్రామిక హబ్బు కోసం రైతులు వేలాది ఎకరాలు త్యాగం చేశారని, అయితే పరిశ్రమల యాజమాన్యం వేరే రాష్ట్రాల నుండి ఉద్యోగులను, కార్మికులను ఏర్పాటు చేసుకుంటున్నారని విమర్శించారు. పారిశ్రామిక హబ్బు లో ఏర్పాటయ్యే పరిశ్రమలలో స్థానిక యువతకే 75% ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా జీవో తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఆగస్టు 23 నుండి 25 వరకు ఒంగోలు నగరంలో సీపీఐ 28వ రాష్ట్ర మహాసభలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, జిల్లా నుండి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కె జగన్నాథం,పి. రామకృష్ణారెడ్డి,జి.చంద్రశేఖర్, కె.శ్రీనివాసులు, నగర సహాయ కార్యదర్శులు సి.మహేష్, డి. శ్రీనివాసరావు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి నాగరాజులు పాల్గొన్నారు.

## అంకితభావంతో విధులు నిర్వహించాలి

మనగళం, కర్నూలు క్రైం : అంకితభావంతో విధులు నిర్వహించాలని, అప్పుడే గుర్తింపు వస్తుందని కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య సూచించారు. కర్నూలు జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో చదువుతూ కానిస్టేబుల్స్ గా ఎంపికయిన అభ్యర్థులను కర్నూలు జాయింట్ కలెక్టర్ అభినందించారు. సోమవారం జాయింట్ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆధ్వర్యంలో కలిసి అభ్యర్థులు మర్యాదపూర్వకంగా జాయింట్ కలెక్టర్ ను కలిశారు. అభ్యర్థులు భవిష్యత్తులో ఇంకా మంచి ఉన్నత స్థాయి ఉద్యోగాలు సాధించాలని జాయింట్ కలెక్టర్ గారు ఆకాంక్షించారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవల్ పోలీసు రిక్రూట్ మెంట్ బోర్డు నిర్వహించిన కానిస్టేబుల్ నియామక పరీక్షలలో విజయం సాధించిన 12 మంది లో 4 గురు సివిల్, 8 మంది ఎపిఎస్పి విభాగాలలో ఉద్యోగాలు సాధించారు. లిఖిత, రవికుమార్, వెంకటేష్, చంద్ర మౌళి సివిల్ కానిస్టేబుళ్ళుగా ఎంపికయ్యారు. అదేవిధంగా చిన్న ఆంజనేయులు, మౌలాలి, లాల్ భాషా, అశోక్ నాయక్, కుమార్, ఫరూక్, పోలి కొండ, సురేష్ ఎపిఎస్పీ కానిస్టేబుళ్ళుగా ఎంపికయ్యారు. జాయింట్ కలెక్టర్ (గ్రంథాలయం అడిషనల్ ఇంచార్జ్) సమకూర్చిన పుస్తకాలను చదవడంతోనే ఈవిజయం సాధించామని అభ్యర్థులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కే ప్రకాష్, అభ్యర్థులు పాల్గొన్నారు.




## రాష్ట్రపతి పాలన విధించాలి

మనగళం, కర్నూలు సిటీ : కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని రద్దు చేసి రాష్ట్రపతి పాలన విధించాలని సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష డిమాండ్ చేశారు. కాంగ్రెస్ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ గారు దొంగ ఓట్లపై పోరాడుతున్న సందర్భంగా సంఘీభావంగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు సోమవారం కలెక్టరేట్ వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో జిలాని బాషా మాట్లాడారు. దేశంలో దొంగ ఓట్ల దందా జరుగుతుందని, ఓటర్లు ఏ పార్టీకి ఓటు వేసిన బీజేపీకి పడే విధంగా ఈవీఎంలను తయారు చేశారని ఆరోపించారు. అదేవిధంగా ఈసీ సహకరించడం సిగ్గుచేటని, ఒక చిన్న గదిలో 80 ఓట్లు ఉండటం, ఒక వ్యక్తికి నాలుగు రాష్ట్రాలలో ఓట్లు ఉండటం ఎంతో దురదృష్టకరమైన విషయమన్నారు. మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందన్నారు. మహారాష్ట్రలో 58 లక్షల ఓట్లు దొంగ ఓట్లు రాత్రికి రాత్రి చేర్పించి అధికారం చేపట్టారని, బీహార్ లో ఇటీవల లక్ష అరవై మూడు వేల ఓట్లు తొలగించారన్నారు. ఈసీ, మోడీ కలిసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని, ఎన్నికల నియమావళిని పరిహాసం చేస్తూ వారు మాత్రమే అధికారంలో ఉండాలని కుట్ర పన్నుతున్నారని విమర్శిచన్షరు. కార్యక్రమంలో పీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, ఐఎన్ టీయూసి రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ఖాద్రి పాషా, కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మహేంద్ర నాయుడు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎన్సి బజారన్న, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు బి బతకన్న, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, డీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శులు రియాజుద్దీన్, సయ్యద్ నవీద్, ఎస్సీ సెల్ మాజీ చైర్మన్ ఈ లాజరస్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు దివాకర్, డీసీసీ మాజీ కార్యదర్శులు బి సుబ్రహ్మణ్యం, అబ్దుల్ హై, ఎస్సీ సెల్ మాజీ టౌన్ అధ్యక్షులు డబ్బు సత్యరాజు నాయకులు ఏం సుంకన్న, ఆనందం మొదలగువారు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పారా అథ్లెటిక్స్ పోటీలలో భవ్యశ్రీ ప్రతిభ




మనగళం, కల్లూరు: పెద్దపాడులోని ఏపీ మోడల్ స్కూల్ లో 9వ తరగతి చదువుతున్న భవ్య శ్రీ ఇటీవల విశాఖపట్నం వేదికగా జరిగిన రాష్ట్ర స్థాయి పారా అథ్లెటిక్స్ పోటీలలో ప్రతిభ చాటారు. సబ్ జూనియర్ విభాగంలో షాట్ పుట్ లో గోల్డ్ మెడల్,డిస్కస్ త్రో విభాగంలో గోల్డ్ మెడల్ సాధించారు. త్వరలో ఢిల్లీలో జరగబోయే జాతీయ స్థాయి పోటీలకు రాష్ట్ర జట్టుల నుంచి విద్యార్థిని పాల్గొంటుందని తల్లితండ్రులు భూపాల్, రత్న కీర్తి తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి విజేతగా నిలవాలని జిల్లా క్రీడాకారులు ఆకాంక్షించారు.

## ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపిన ఎంపీ బస్తిపాటి నాగరాజు

మనగళం, కర్నూలు సిటీ : ఆపరేషన్ సిందూర్ విజయవంతం చేసినందుకు కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. పార్లమెంటులోని పీ.ఎం కార్యాలయం లో కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, సహచర టీడీపీ ఎంపీలతో కలిసి బస్తిపాటి నాగరాజు ప్రధాన మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా ఆపరేషన్ సిందూర్ కి సంబంధించిన పలు విషయాల పై ప్రధాని మోదీ తో చర్చించి కృతజ్ఞతలు తెలిపారు.




## మైనారిటీల సంక్షేమం, అభివృద్ధికి జగన్ పెద్దపీట

మనగళం, కర్నూలు సిటీ : మైనారిటీల సంక్షేమం, అభివృద్ధికి మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి పెద్దపీట వేశారని మైనారిటీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వి. ఖాదర్ బాషా పేర్కొన్నారు. వైసీపీ కేంద్ర కార్యాలయంలో మైనారిటీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వి. ఖాదర్ భాషా అధ్యక్షతన మైనారిటీ విభాగ సమీక్షా సమావేశం నిర్వహించారు. వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అనుబంధ విభాగాల ఇంచార్జి ఆలూరు సాంబ శివా రెడ్డి, మైనారిటీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ మొహమ్మద్ అబ్దుల్ హఫీజ్ ఖాన్, మైనారిటీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జోనల్ అధ్యక్షులు, మరియు విభాగ జిల్లా అధ్యక్షులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి అడుగుజాడల్లో వైఎస్ జగన్ మైనారిటీల సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేశారని గుర్తు చేశారు. చంద్రబాబు నాయుడు మైనారిటీలకు ఇచ్చిన ఒక్క వాగ్దానం అమలు చేయలేదని విమర్శించారు. నేను వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకం అని చెప్పిన చంద్రబాబు బిల్లుకు మద్దతిచ్చారన్నారు. టీడీపీ, జనసేన ముస్లింలకు తీరని అన్యాయం చేశాయని, ముస్లిం సమాజం అంతా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వెంట నడవాలని పిలుపునిచ్చారు.

# బాధితుల సమస్యలపై నిర్లక్ష్యం తగదు

– ప్రజల సమస్యలు నిర్ణీత గడువు లోపు పరిష్కరించాలి – జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా




మనగళం, నంద్యాల : జిల్లాలోని వివిధ శాఖల అధికారులు పిజిఆర్ఎస్ సమస్యలపై నిర్లక్ష్యం చూపకుండా నిర్ణీత గడువు లోపల పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్లోని పీజీ ఆర్ఎస్ హాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్, డీఆర్వో ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన ప్రతి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి అర్జీదారునికి అర్థమయ్యే విధంగా ఎండార్స్మెంట్ పంపాలన్నారు.

ముఖ్యమంత్రి కార్యాలయం నుండి అందిన ఫిర్యాదులపై కూడా ప్రత్యేక దృష్టి సారించి నిర్ణీత కాలవ్యవధిలోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదుల పరిష్కారంపై సీఎంఓ కార్యాలయం నేరుగా పర్యవేక్షిస్తున్న నేపథ్యంలో ఏమాత్రం అశ్రద్ధ చేయకుండా సమస్యలను పరిష్కరించాలన్నారు. ఇప్పటికే బియాండ్ ఎస్ఎల్ఏ ఉన్న దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాలన్నారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎన్నో వ్యయ ప్రయాసాలకోర్చి పిజిఆర్ఎస్ కార్యక్రమానికి వస్తుంటారని అధికారులు వారి సమస్యలను దృష్టిలో ఉంచుకొని సావధానంగా సమస్య పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు.

ఇంతి స్థలం మంజూరు చేయండి

నంద్యాల మండలం, నడిగడ్డవీధికి చెందిన షేక్ నబిరసూల్ తనకు సొంత ఇల్లు లేదని ప్రస్తుతం బాడుగ ఇంటిలో ఉంటూ ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడుతున్నానని ఇంటి స్థలం మంజూరు చేయాలని కలెక్టర్ కు అర్జీ సమర్పించారు. బండిఆత్మకూరు మండలం, నారాయణపురం గ్రామానికి చెందిన షేక్ కరీముల్లా తనకు భూమి లేదని, ఇతరుల భూమి తన పేరు మీద చూపడంతో తన కుమార్తెకు ప్రభుత్వం అందజేస్తున్న తల్లికి వందనం వర్తించలేదన్నారు. తన పేరు మీద ఉన్న ఇతరుల భూమిని తొలగించి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ కు అర్చి సమర్పించారు. నంద్యాల మండలం, కానాలగ్రామానికి చెందిన షేక్ ఖాజాబీ తన కుటుంబానికి చెందిన హౌసింగ్ మ్యాపింగ్ లో గుర్తు తెలియని వ్యక్తిని చేర్చడంతో తమకు ప్రభుత్వ పథకాలు అందడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే అతనిని మా హౌసింగ్ మ్యాప్ నుంచి తొలగించాలని జిల్లా కలెక్టర్ కు అర్జీ సమర్పించారు.

# జిల్లా కలెక్టర్, జేసీ లకు రాఖీ కట్టిన బ్రహ్మకుమారీలు



మనగళం, నంద్యాల: రక్షాబంధన్ పురస్కరించుకొని.. నంద్యాల పట్టణం ఎన్జీవో కాలనీలోని బ్రహ్మకుమారీలు సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్ లో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్, అధికారులకు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ శాంతి సౌభాగ్యాలతో కలిసి మెలిసి జీవించాలన్నారు. ఈర్ష, పగ, ప్రతీకారం వంటి ద్వేషాలను పూర్తిగా తొలగించుకొని సోదర భావంతో కలిసి మెలిసి జీవించాలన్నదే రక్షాబంధన్ యొక్క ముఖ్య ఉద్దేశమని ఈ దిశగా ప్రతి ఒక్కరూ ముందుకు వెళ్లాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

# పల్లకీ ఉత్సవం




మనగళం శ్రీశైలం : లోకకల్యాణంకోసం దేవస్థానం ఈ రోజు ( 10.08.2025%రి% రాత్రి శ్రీ స్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహిస్తోంది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూలా నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా (సర్కారి సేవగా) జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవాసంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది.. అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడుతాయి.

# శ్రీశైలం పరిధిలో డ్రోన్ నిఘా



మనగళం శ్రీశైలం : శ్రీశైలం క్షేత్ర పరిధిలో సోమవారం డ్రోన్లతో పర్యవేక్షణ చేపట్టామని సీఐ జి.ప్రసాదరావు తెలిపారు. జిల్లా ఎస్పీ, ఆత్మకూరు డీఎస్పీ సూచనల మేరకు పలు ప్రాంతాల్లో డ్రోన్ ద్వారా ట్రాఫిక్ నియంత్రణతోపాటు చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలపై కఠినంగా నిఘా ఉంచినట్లు పేర్కొన్నారు. శ్రీశైలంలో జూదం, మద్యం, గంజాయ్ వంటి అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు.

# బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం



మనగళం, నంద్యాల: చాగలమర్రి మండలం, చిన్నవంగలి గ్రామానికి చెందిన తల్లపురెడ్డి గురుశేఖర్ రెడ్డి మట్టిమిద్దె కూలి అక్కడికక్కడే నలుగురు కుటుంబ సభ్యులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు సోమవారం పిజిఆర్ఎస్ హాల్లో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా చేతుల మీదుగా మృతుల కుటుంబ సభ్యులకు రూ. 4.50 లక్షల మెగా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చిన్నవంగలి గ్రామంలో 2024వ సంవత్సరం, ఆగస్టు 2వ తేదీన భారీ వర్షాల వల్ల మట్టిమిద్దె కూలి తల్లపురెడ్డి గురుశేఖర్ రెడ్డి, భార్య దస్తగిరమ్మ, కుమార్తెలు పవిత్ర, గురులక్ష్మి, నలుగురు అక్కడికక్కడే మృతి చెందడం జరిగిందన్నారు. తల్లపురెడ్డి గురుశేఖర్ రెడ్డి రెండవ కుమార్తె ప్రసన్న ప్రొద్దుటూరులోని ప్రభుత్వ హాస్టల్లో చదువుతూ ఉండటంతో ప్రమాదం నుంచి బయటపడిందన్నారు. కుటుంబ సభ్యులందరూ మృతి చెందడంతో ఆమె దిక్కులేని విద్యార్థినిగా మిగిలిపోయింది. దీంతో కడప జిల్లా, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు కానగూడూరు బ్రాంచ్ వారు పిఎం ఎస్ బివై నుంచి రూ. 2 లక్షలు, పి ఎం జెజెవై నుంచి రూ. 2లక్షలు, క్రాప్ లోన్ యాక్సిడెంటల్ బీమాకు సంబంధించి రూ.50 వేలు, మొత్తం రూ.4.50 లక్షల మెగా చెక్కును జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా విద్యార్థిని ప్రసన్న, మరియు ఆమె అవ్వ ఆవుల రామసుబ్బమ్మకు అందజేయడం జరిగిందన్నారు. ప్రసన్నకు ఆర్థిక సహాయం అందజేయడంలో కృషిచేసిన ఆళ్లగడ్డ ఆంధ్ర అక్షరాస్యత కేంద్రం ప్రతినిధులను జిల్లా కలెక్టర్ అభినందించారు.

# శివపద సంకీర్తనోత్సవం





మనగళం శ్రీశైలం : శ్రావణమాసోత్సవాలలో భాగంగా దేవస్థానం ఈ రోజు (10.08.2025) శివపద సంకీర్తనోత్సవాన్ని నిర్వహిస్తోంది. ఆలయ దక్షిణమాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో ప్రముఖ ప్రవచన కర్త బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మగారు రచించిన 'శివపదం' సంకీర్తనలను ప్రముఖ నేపథ్య గాయకులైన శ్రీ నిహాల్ గారి బృందం ఆలాపించడం జరుగుతోంది. ఈ కార్యక్రమములో ముందుగా జ్యోతి ప్రజ్వలన చేయబడింది. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు మాట్లాడుతూ శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరిపించాలనే భావనతో దేవస్థానం నిత్య కళారాధనగా ప్రతీరోజు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నదన్నారు. హరికథ, సంప్రదాయనృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని, గాత్రకచేరి లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమములో ఎంతో మంది కళాకారులను దేవస్థానం ప్రోత్సహించడం జరుగుతోందన్నారు. శ్రావణమాసోత్సవాలను పురస్కరించుకుని శివపదం సంకీర్తన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖశర్మగారు తదేకదీక్షతో రోజుకొకటి తక్కువకాకుండా శివార్పణంగా వేయిన్నూట పదార్లకు పైగా శివకీర్తనలను రచించారన్నారు. ఈ కీర్తనలే 'శివపదం' పేరుతో ప్రసిద్ధి చెందాయన్నారు. ఈనాటి సంకీర్తన కార్యక్రమములో నేపథ్యగాయకులైన నిహాల్ బృందంలోని జె.వి.ఎస్.ఆర్.ఎస్. ప్రసాద్, సర్వజ్ఞ, కార్తిక, శర్మిష్ఠ, తన్విశ్రీ, శృతి ఆయా సంకీర్తనలను ఆలాపిస్తున్నారు. గణపతయే గణపతయే, శివ శివ మహాలింగ, పార్వతీశంకరులు, నమశ్శివాయ, ఇది ప్రదోషవేళ, పంచామృతాలతో, శివకామసుందరీ, నమో నమో ఉమాపతీ మొదలైన కీర్తనలను గాయనీ గాయకులు ఆలాపించడం జరుగుతోంది. దీఈ కార్యక్రమానికి మృదంగ సహకారాన్ని టి.పి. బాలసుబ్రహ్మణ్యం మరియు వయోలిన్ సహకారాన్ని కౌండిన్య అందిస్తున్నారు..




# భక్తులతో కిటకిటలాడుతున్న శ్రీశైలం



మనగళం శ్రీశైలం: శ్రీశైలంటెంపుల్: శ్రీశైల మహాక్షేత్రంలో వెలసిన శ్రీభ్రమరాంబా మల్లికార్జున స్వామిఅమ్మవార్ల దర్శనానికి భక్తులు పోటెత్తారు. సోమవారం శ్రావణమాసం పురస్కరించుకుని స్వామిఅమ్మవార్లను దర్శించుకునేందుకు భక్తు లు అధికసంఖ్యలో తరలివచ్చారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు మల్లన్న దర్శనానికి భారీగా తరలివచ్చారు. వేకువజాము నుంచి పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు మల్లికార్జునస్వామివారి దర్శనానికి క్యూలైన్ వద్దకు చేరుకున్నారు. ఉచిత, శీఘ్ర, అతిశీఘ్ర దర్శన క్యూలైన్ల ద్వారా భక్తులు స్వామిఅమ్మవార్లను దర్శించుకున్నారు. మూడు విడతలుగా పలువురు భక్తులు టికెట్లు పొంది స్వామివారి స్పర్శదర్శనం నిర్వహించు కున్నారు. భక్తుల శివనామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. భక్తుల రద్దీతో క్షేత్ర పురవీధులన్నీ కిటకిటలాడాయి.

# నేడు నాగమధు యాదవ్ కు సన్మానం



మనగళం, కర్నూలు సిటీ : ఆల్ ఇండియా యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శిగా ఎన్నికై న నాగమధు యాదవ్ మంగళవారం కర్నూలు రానున్నారని యువజన కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ నేపథ్యంలో యువజన కాంగ్రెస్, ఎన్ఎస్ యూ ఆధ్వర్యంలో నాగమధు యాదవ్ సన్మానించనున్నారు. మొదట కర్నూల్ నగరం నందలి బళ్లారి చౌరస్తా, హనుమాన్ టెంపుల్ నుంచి ర్యాలీగా బయలుదేరి రాజవిహార్ సర్కిల్ చేరుకుంటారు. అక్కడ ఇందిరా గాంధీ గారి విగ్రహానికి, కోట్ల సర్కిల్ నందలి కోట్ల విజయభాస్కర రెడ్డి విగ్రహములకు పూలమాలలు వేసి నివాళులర్పిస్తారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం చేరుకున్న అనంతరం నాగమధు యాదవ్ సన్మాన సభ నిర్వహిస్తామని నాయకులు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు, నియోజక వర్గాల కోఆర్డినేటర్లు, డీసీపీ, సిటీ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు, అనుబంధ సంస్థలైన జిల్లా యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీ సెల్, కేకేసి, కిసాన్ సెల్, సేవాదళ్, లీగల్ సెల్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు నాగమధు యాదవ్ సన్మాన సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# అన్నదాత సుఖీభవ.



మన గళం, ట్రాక్టర్ ర్యాలీ మరియు అన్నదాత సభ., గౌరవనీయులు మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు. మరియు. మన పత్తికొండ ఎమ్మెల్యే గౌరవనీయులు శ్రీ కె ఈ శ్యామ్ కుమార్ గారుఆదేశాల మేరకు పత్తికొండ మండలం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు. నాయకులు. క్లస్టర్ ఇంచార్జిలు. యూనిట్ ఇన్చార్జులు. భూత్ ఇన్చార్జులు మరియు ముఖ్యంగా రైతు సోదరులకు తెలియజేయడమేమనగా. కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్ సిక్స్ అన్నదాత సుఖీభవ భాగంలో రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి రైతుకి అన్నదాత సుఖీభవ పథకంలో భాగంగా ప్రతి రైతుకు ప్రతి సంవత్సరం 20000 రూపాయలు ఆర్థిక సహాయం కింద మొదటి విడుదగా 7000 రూపాయలు వారి అకౌంట్లో జమ చేయడం జరిగింది. ఈ బహుత్కర కార్యక్రమం పురస్కరించుకొని 12. 8.2025. తేదీ నాడు మంగళవారం ఉదయం 10 గంటలకి మన పత్తికొండ మండలం అంబేద్కర్ సర్కిల్ నుండి మార్కెట్ యార్డ్ వరకు ట్రాక్టర్ ఇంజన్లతో మరియు ఎద్దుల పండ్లతో ర్యాలీ నిర్వహించబడును ఈ ర్యాలీకి అందరు తరలివచ్చి జయప్రదం చేయవలసిందిగా కోరడమైనది ఇట్లు తెలుగుదేశం పార్టీ మీ.మండల అధ్యక్షులు. కడవలసుధాకర్ పత్తికొండ

# పారిశుద్ధ్య పనులను ముమ్మరంగా చేపట్టాలి

మనగళం, కర్నూలు కార్పొరేషన్ : ఖండేరి, చిదంబరావు వీధిలోని 1, 2, 3 సచివాలయాలను నగరపాలక ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి సోమవారం తనిఖీ చేశారు. పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా చేపట్టాలని, సీ అండ్ డీ నిర్వహణ పనులను పకడ్బందీగా నిర్వహించాలని ఈ సందర్భంగా సిబ్బందికి ఆయన సూచించారు.

# గుమ్మకొండ గ్రామంలోగెలుపొందిన వృషభలకు బహుమతులు అందజేత



మన గళండోన్ మండల పరిధిలోని గుమ్మకొండ గ్రామంలో శ్రీశ్రీ శ్రీ అభయ ఆంజనేయస్వామి శ్రావణమాసం సందర్భంగా ఆదివారం బండలాగుడు పోటీలు నిర్వహించడమైనది. ఈ పోటీలలో గెలుపొందిన 6 పళ్ళ విభాగం వృషభలకు మొదటి బహు మతి బి ఎస్ ఎస్ రెడ్డి ఎస్ కొత్తూరు నాగర్ కర్నూలు కుచెందిన మొదటి బహుమతి 40వేలు చిన్న రంగారెడ్డి జి రంగారెడ్డి రంగస్వామి చేతులమీదుగా ఇవ్వడం జరిగింది. రెండో బహుమతి వెంకటగిరి గ్రామానికి చెందిన వృషభములు విజయం సాధించాయి. ఈ బహుమతి 30 వేల రూపాయలు కుమ్మరి రమేష్ చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. మూడో బహుమతి నాలుగో బహుమతి ఐదో బహుమతి ఆరో బహుమతులు గెలుపొందిన వృషభములకు గ్రామ పెద్దల సమక్షంలో ఇవ్వడం జరిగింది.

# శ్రీశైలం ఘాట్లో రెండు బస్సులు ఢీ



మనగళం శ్రీశైలం : శ్రీశైలం-దోర్నాల ఘాట్ తుమ్మల బైలు సమీపంలో సోమవారం ఉదయం రెండు బస్సులు ఢీకొన్నాయి. ఈ ఘటనలో పలువురికి గాయాలైనట్లు సమాచారం. ఓ బస్సు డ్రైవర్ కాలు ఇరుక్కోగా ప్రయాణికులు అతికష్టం మీద బయటకు తీసినట్లు తెలిసింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# లోకకల్యాణార్థం పంచమఠాలలో పూజాదికాలు



మనగళం శ్రీశైలం : లోక కల్యాణార్థం పంచమఠాలలో ఈ రోజు (11.08.2025) ఉదయం విశేషంగా అభిషేకం, పుష్పార్చనలు జరిపించబడ్డాయి. ముందుగా ఘంటామఠంలో ఆ తరువాత వరుసగా భీమశంకరమఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠం, సారంగధర మఠాలలో ఈ పూజాదికాలు జరిపించడం జరిగింది. కాగా ఈ రోజు జరిగిన విశేషపూజాదికాలలో ముందుగా అర్చకస్వాములు లోకకల్యాణ సంకల్పాన్నిపఠించారు. ఈ సంకల్పంలో దేశం శాంతి సౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి దేశం పాడిపంటలతో తులతూగాలనీ, జనులందరికీ ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాల మరణాలు రాకుండా ఉండాలనీ, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని ఘంటామఠంలోని గణపతికి పూజాదికాలు నిర్వహించబడ్డాయి. తరువాత అన్ని మఠాలలో సంప్రదాయబద్ధంగా అభిషేకాది అర్చనలను నిర్వహించబడ్డాయి. కాగా శ్రీశైల సంస్కృతిలో చాలాకాలం పాటు మఠాలు ప్రధానపాత్ర పోషించాయి. ప్రస్తుత సాధారణశకం 7వ శతాబ్దం నుంచి నిర్మించబడ్డ ఈ మఠాలు, గర్భాలయం, అంతరాలయం, ముఖమండపం లాంటి నిర్మాణాలను కలిగివుండి, చూడటానికి ఆలయాల మాదిరిగానే కనిపిస్తాయి. కొన్ని శతాబ్దాల నుండి కూడా ఈ మఠాలన్నీ క్షేత్ర ప్రశాంతతలోనూ, ఆలయ నిర్వహణలోనూ, ఆధ్యాత్మికపరంగా, భక్తులకు సదుపాయాలను కల్పించడంలోనూ ప్రధాన భూమికను వహించాయి. శ్రీశైలంలో కొన్ని మఠాలు కాలగర్భములో కలిసిపోగా, ప్రస్తుతం ఆలయానికి దగ్గరలో వాయువ్య భాగాన ఘంటామఠం, భీమశంకరమఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠం, సారంగధరమఠం అనే మఠాలు పంచమఠాలనే పేర్లతో పిలువబడుతున్నాయి. కాగా శిథిలావస్థలో ఉన్న ఈ మఠాలలో ఘంటామఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠాలను దేవస్థానం పూర్తిగా పునరుద్ధరించింది. ప్రాచీన నిర్మాణశైలికి ఎలాంటి విఘాతం కలుగకుండా ఈ పునర్నిర్మాణ పనులు పూర్తి చేయబడ్డాయి. అదేవిధంగా భీమశంకర మఠానికి తగు మరమ్మతులు కూడా చేయబడ్డాయి. ఈ మఠాలలోని దేవతామూర్తులకు నిత్యధూపదీప నివేదన కైంకర్యాలు జరిపించడం జరుగుతోంది.

# నంద్యాల జిల్లా యువకుల రక్షణకు చర్యలు తీసుకోండి

- విదేశాంగ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి బి. శ్యామ్ కు ఎంపీ బైరెడ్డి శబరి విన్నపం

మనగళం, కర్నూలు సిటీ : విదేశాంగ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి బి. శ్యామ్ ను నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి మర్యాద పూర్వకంగా కలిశారు. మయన్మార్ సరిహద్దు వద్ద మోసపూరితంగా బంధించబడి హింస, బలవంతపు పనులకు గురవుతున్న నంద్యాల జిల్లా యువకులు గండబోయిన భువనేశ్, గండబోయిన దినేశ్ సహా 10 మంది భారతీయుల రక్షణ కోసం అత్యవసర చర్యలు తీసుకోవాలని ఎంపీ విన్నవించారు. మన పౌరుల భద్రత, గౌరవం మన ప్రథమ కర్తవ్యమని, సురక్షితంగా భారత్‌కు తీసుకురావాలని ఎంపీ కోరారు.



# దేశ ఐక్యతకు చిహ్నం జాతీయ జెండా

- ప్రతి ఇంటా మువ్వన్నెల జెండా ఎగరాలి
- మహనీయుల త్యాగలతోనే ఈరోజు స్వేచ్ఛ గా జీవిస్తున్నాం
- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా




మనగళం, కర్నూలు కలెక్టరేట్ : దేశ ఐక్యతకు చిహ్నం జాతీయ జెండా అని, ప్రతి ఇంటా మువ్వన్నెల జెండా ఎగరాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో నిర్వహించిన హర్ ఘర్ తిరంగా మహోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్సీ బీటీ నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆజాదీ కా అమృత్ మహోత్సవం లో భాగంగా 75 వ స్వాతంత్ర్య దినోత్సవం నుండి ప్రతి సంవత్సరం కూడా ఆగస్టు 2 వ తేది నుండి 15 వ తేది వరకు హర్ ఘర్ తిరంగా మహోత్సవం కార్యక్రమాలను నిర్వహించుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగా ర్యాలీ లు, సెల్ఫీ పాయింట్ ఏర్పాటు, కాండిల్ లైట్ తదితర కార్యక్రమాలను నిర్వహించామన్నారు. స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, ప్రతి సంవత్సరంలో రెండు వారాల పాటు ప్రతి ఇంటి మీద జెండా ఎగరాలనే ఉద్దేశంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయన్నారు. మతాలు , కులాలు వేరు అయినప్పటికీ భారతీయ పౌరులందంరూ ఉమ్మడిగా కట్టుబడి ఉండేది జాతీయ జెండా కే అన్నారు. జాతీయ జెండాను రూపొందించిన వ్యక్తి పింగళి వెంకయ్య అని, వారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, కృష్ణా జిల్లా, మచిలీపట్నం దగ్గర ఉన్న భట్లపెనుమర్రు గ్రామంలో జన్మించారన్నారని గుర్తు చేశారు. ఎంఎల్సీ బీటీ నాయుడు మాట్లాడుతూ బ్రిటిష్ వారిని భారతదేశం నుండి తరిమికొట్టడానికి లక్షలాదిమంది స్వాతంత్ర ఉద్యమంలో పాలు పంచుకోవడం జరిగిందన్నారు. మన జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారు కావడం గర్వకారణమన్నారు. ప్రతి ఇళ్లు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల మీద జాతీయ జెండాను ఎగురవేసి మన ఐక్యతను తెలియచేయాలని ఎమ్మెల్సీ పిలుపునిచ్చారు. నృత్య ప్రదర్శన చేసిన విద్యార్థులకు కలెక్టర్, ఎమ్మెల్సీ జ్ఞాపిక లను అందచేశారు. కార్యక్రమంలో డీఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ , కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, సిపిఓ హిమ ప్రభాకర్ రాజు, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, సెట్కూరు సీఈఓ వేణుగోపాల్, ఐసిడిఎస్ పిడి విజయ, డి ఆర్ డి ఏ పిడి రమణ రెడ్డి, హౌసింగ్ పీడీ చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం ఘాట్ రోడ్డులో రెండు ఏపీఎస్ఆర్టీసీ బస్సులు




- బస్సులు ఢీకొనడంతో భారీగా ట్రాఫిక్ జాం




మనగళం శ్రీశైలం : శ్రీశైలం టు దోర్నాల ఘాట్ రోడ్డులో రెండు ఆర్టీసీ బస్సులు ఢీకొన్నాయి ఒక బస్సు నూజివీడు పోతే ఇంకొక బస్సు ఆత్మకూరు డిపో బస్సు ఆ రెండు బస్సులు ఢీకొనగా ఒక డ్రైవర్ కార్లు అందులో ఇరుక్కుపోయి ప్రయాణికుల సహాయంతో బయటికి తీయడం జరిగినది ప్రయాణికులకు కొంతమందికి స్వల్ప గాయాలు అయినాయి ఈ రెండు బస్సులు ఢీకొనడంతో శ్రీశైలం టు దోర్నాల 20 కిలోమీటర్ల మేర ఇరువైపులా భారీ ట్రాఫిక్ జామ్ అయింది శ్రీశైలంకి విచ్చేయభక్తులు విచ్చేసిన భక్తులు ట్రాఫిక్ జామ్ వలన భారీ ఇబ్బందులు ఎదుర్కొన్నారు

# సచివాలయ ఉద్యోగులు బాధ్యతాయుతంగా పనిచేయాలి



మనగళం, కర్నూలు కార్పొరేషన్ : సచివాలయ ఉద్యోగులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశించారు. సోమవారం ఆయన 20వ దండేగిరి, 21వ ఖడక్‌పుర సచివాలయాలను తనిఖీ చేశారు. సచివాలయ ఉద్యోగులు ప్రజల పట్ల జవాబుదారీతనంతో వారి మన్ననలు పొందేలా పనిచేయాలని సూచించారు. ప్రజలను పదేపదే తిప్పుకోకుండా మెరుగైన సేవలను అందించాలని పేర్కొన్నారు. సచివాలయాల్లో ఏవైనా మౌలిక సదుపాయాలు అవసరూ ఉంటే పరిష్కారించాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఏ.క్యాంపులో ఉన్న రెండు థీమ్ పార్కుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పద్మలత రెడ్డి, ఇంచార్జీ ఎంఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, డిఈఈ గిరిరాజ్, ఏఈలు జనార్ధన్, రాంమోహన్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ఎస్ సేవలు అమోఘమైనవి

– రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేష్



(మన గళం,కర్నూలు) : దేశ సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణలోఆర్ఎస్ఎస్ సేవలు అమోఘమని రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేష్ అన్నారు. ఆచార,వ్యవహారాలను సంరక్షిస్తూ ప్రతి రంగంలో ఆర్ఎస్ఎస్ చేస్తున్నటువంటి సేవలు ప్రశంసనీయమని ఆయన కొనియాడారు. స్థానిక కర్నూలు నగర శివారులోని మునగాలపాడు వద్ద 10 ఎకరాల విస్తీర్ణంలో కేశవ స్మృతి మండలి నూతన భవన నిర్మాణానికి అచలానంద ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీ విరజానంద స్వామి ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ సంస్థ సభ్యులు ఎంతో క్రమశిక్షణతో కూడిన వారన్నారు. తను కూడా ఎనిమిదో ఏట నుంచి ఆర్ఎస్ఎస్ శాఖకు వెళ్లేవాడినని తద్వారా క్రమశిక్షణ, మంచి నడవడిక అలబడ్డాయన్నారు. పిల్లలకు చిన్నప్పటినుంచే పెద్దలను గౌరవించే సంస్కృతి, దేశం పట్ల భక్తి అలవాడేలా సంస్థ ఎంతగానో కృషి చేస్తుందని టీజీ వెంకటేష్ అన్నారు. చిన్నప్పటినుంచే పిల్లలలో క్రమశిక్షణ మంచి నడవడిక అలవాడితే తద్వారా సమాజం దేశం అభివృద్ధి చెంది బలంగా తయారవుతుందని అన్నారు. ప్రపంచంలో ఎటువంటి ప్రతిఫలాపేక్ష లేకుండా సమాజ సేవకు అంకితమయ్యే సంస్థ ఏదైనా ఉందంటే అది ఆర్ఎస్ఎస్ మాత్రమేనని టీజీ వెంకటేష్ కొనియాడారు. సంఘ శాఖలో క్రమశిక్షణను అలవర్చుకుని తమ కుటుంబాలను కూడా వదులుకొని సమాజం కోసమే జీవితాలను అంకితం చేసిన వారిని ఎంతోమందిని కూడా ఇక్కడ చూడవచ్చు అని ఆయన అన్నారు. అటువంటి సంస్థ చేపట్టినటువంటి కార్యక్రమాల్లో తాము కూడా భాగం కావడం తమ పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్టు టీజీ వెంకటేష్ తెలిపారు. సంస్థ చేపడుతున్నటువంటి కేశవ స్మృతి మండలి నిర్మాణానికి తన తల్లి దివంగత గౌరమ్మ పేరు మీద ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నట్టు ఆయన తెలిపారు. మున్ముందు కూడా ఆర్ఎస్ఎస్ సంస్థ చేపట్టే ఎటువంటి కార్యక్రమాల కైనా తనవంతుగా పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు ఉంటాయని టీజీ వెంకటేష్ హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థలదాతలు శ్రీ భగవాన్ బాలసాయి సెంట్రల్ ట్రస్టీ రామారావు, ఆదర్శ అనంతయ్య, ఆర్ఎస్ఎస్ అఖిలభారత సేవా ప్రముఖ సెంథిల్, క్షేత్ర ప్రచారక్ భరత్ కుమార్, మేయర్ బి వై రామయ్య, ఎమ్మెల్యే పార్థసారథి,కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్ పర్సన్ నగరూరు శమంతకమణి, భాజపా రాష్ట్రకార్యవర్గ సభ్యుడు నగరూరు రాఘవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.





## అనుమతి లేని ఎనిమిదవ తరగతి స్కూల్ సీజ్ చేస్తామని హెచ్చరించిన ఎంఈఓ




మన గళం గూడూరు: కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గంలోని గూడూరు పట్టణంలో గూడూరు మండల విద్యాధికారి సునీలమ్మ సోమవారము జీనియస్ గ్లోబల్ స్కూల్లో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు అనుమతులు లేకుండా ఎనిమిదో తరగతి నిర్వహిస్తున్నట్లు ఏడో తరగతి విద్యార్థులకు ఎనిమిదో తరగతి పాఠాలు బోధిస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నట్లు గుర్తించారు పాఠ్యపుస్తకాలు లేకుండా నోటు పుస్తకాలపై బోధన జరుగుతుందని యజమాన్యం నిర్లక్ష్యాన్ని తీవ్రంగా పరిగణించి స్కూలు సీజ్ చేస్తామని గూడూరు మండల విద్యాధికారి సునీలమ్మ హెచ్చరించారు



## సాంస్కృతిక కార్యక్రమాలు

మనగళం శ్రీశైలం : దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈ రోజు (11.08.2025) నాట్య స్కూల్ ఆఫ్ కూచిపూడి, సికింద్రాబాద్ వారిచే సంప్రదాయ నృత్య కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో వినాయక కౌత్వం, ఆనంద నర్తన గణపతిం, అయిగిరి నందిని, శివ తాండవ స్తోత్రం, శివ లీలలు, శివ పార్వతి కల్యాణం తదితర గీతాలకు మనస్విని, శ్రీజ, శరణ్య, కావ్య, హిమబిందు, సంప్రీతి, సంయుక్త, సహస్ర తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. నిత్యకళారాధన










# శ్రీ భ్రమరాంబా మల్లికార్జునస్వామి వార్ల దేవస్థానం శ్రీశైలం

మనగళం శ్రీశైలం : శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకోవడానికి వచ్చిన భక్తులకు తగిన వసతి, భోజన సదుపాయాలను అందించుటకు దేవస్థాన పరిధిలో ఉన్న ఏర్పాట్లుకు అదనముగా వారి వారి సామాజిక వర్గ భక్తులు వచ్చునపుడు అసౌకర్యము కలగకుండా ఉండుటకు గాను వారి అభ్యర్ధన మేరకు దేవస్థానము భూమిని కేటాయించడమైనది. అటువంటి సామాజిక సత్రములలో శ్రీశైల కౌండిన్య గౌడసత్రం ఒకటి. సదరు సత్రము నిర్వహణలో వచ్చిన అభిప్రాయభేదముల దృష్ట్యా నూతనంగా తాత్కాలిక కార్యనిర్వాహక వర్గమును దేవస్థానము ఆధ్వర్యంలో ఏర్పాటు చేయవలసినదిగా మార్చిలో ఈ దేవస్థానమును సదరు సత్ర నిర్వాహకులు కోరియున్నారు. అందుకు అనుగుణంగా దేవస్థానము సిబ్బంది వారి సమక్షంలో శ్రీశైలంలో గల కౌండిన్య గౌడ సత్రం నూతన తాత్కాలిక కార్యనిర్వాహక వర్గమును ఏర్పాటు చేయుటకు ఈ నెల 24.07.2025వ తేదీని నిర్ణయించడమైనది. సదరు ప్రత్యేక సమావేశమును నిర్వహించుటకు గాను దేవస్థానపు సిబ్బంది అయిన 1. శ్రీ ఇ. చంద్రశేఖర రెడ్డి, దేవస్థాన అసిస్టెంట్ కమిషనర్, 2. శ్రీ పి. మురళీ బాలకృష్ణ కార్యనిర్వాహక ఇంజనీరు, 3. శ్రీ యం. శ్రీనివాసరావు పర్యవేక్షకులు, 4 శ్రీ మల్లికార్జున, పర్యవేక్షకులు, సీ.ఎస్.ఓ. 5.ఇ. మల్లిక్ రాజ పర్యవేక్షకులు, 6.కె. శ్రీనివాసులు, సీనియర్ అసిస్టెంట్ వారిని సభ్యులుగా నియమించడం జరిగింది. కాగా గతములో ఈ ప్రతిక సమావేశమును తేది: 24.07.2025 నిర్వహించాలని నిర్ణయించడమైనది. కానీ శ్రీమతి జి. అనురాధ ప్రెసిడెంట్ వారు ఈ కార్యాలయపు ఆర్.సి.నం.సి5/1929/2007, తేది. 05.07. 2025 న జారీ చేసిన నోటీసు తీవ్ర అభ్యంతరముగా ఉందని తెలుపుతూ, సదరు విషయమై గౌరవ ఉన్నత న్యాయ స్థానం నందు %ఔ్ర.చీశీ%.1877/2025 వ్యాజ్యము దాఖలు చేసియున్నామని, కార్యాలయం వారి %ూ=ూూాాజుణ జూవీవీ×ుజుజు% ఎన్నిక ప్రక్రియ తక్షణమే నిలిపివేయాలని, కోర్టు పరిధిలో ఉన్నదని తెలిపియున్నారు, %డ% చింతల మల్లేష్ గౌడ్ ఇతరులు 6 మంది రెండు తెలుగు రాష్ట్రాల గౌడ పెద్దలైనటువంటి శ్రీ కె. ప్రభాకర్ గౌడ్ గారి ఆధ్వర్యములో నూతన కమిటీని ఎన్నుకోదలచియున్నామని, అయితే అనుకోకుండా కె.యి. ప్రభాకర్ గౌడ్ వారి అల్లుడు గారు శివైక్యం (మరణించిచారు) చెందియున్నారని తెలుపుతూ వాయిదా అభ్యర్థించియున్నారు. వేయవలసినదిగా వారి అభ్యర్ధనను పరిగణలోకి తీసుకొని తేది.24.07.2025న జరగనున్న సమావేశమును హుండీ లెక్కింపు కారణంగాను, వర్షాలు మరియు సిబ్బంది శ్రావణ మాసం ఏర్పాట్లలో నిమగ్నమై వున్నందున సదరు సమావేశమును వాయిదా వేస్తూ పత్రికా ప్రకటన జారీ చేయుట జరిగినది. ప్రస్తుతము ఈ సమావేశాన్ని తేది 20.08.2025 న నిర్వహించాలని నిర్ణయించడమైనది. కనుక,పై తెలిపిన తేది:20.08.2025 న ఉదయం 11.00 గంటలకు శ్రీశైల ఆర్య గౌడ ఈడిగ సత్రములో జరపబడు ప్రత్యేక సమావేశములో పాల్గొని వివాధరహిత తాత్కాలిక కార్యనిర్వాహక వర్గమును ఏర్పాటు చేసుకోనవలసినదిగా కౌండిన్య గౌడ పెద్దలకు, డోనర్లకు తెలియజేయుచూ ఈ ప్రతిక ప్రకటనకు జారిచేయడమైనది.






Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310